సమావేశము - III
వాల్యూము - IV
నెం. 5

వెల : రూ. 10-00
5 అక్టోబర్, 2015
సోమవారము,
(శక సం. 1937,
భాద్రపద - 8)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 01 |
| 2. | ప్రభుత్వ తీర్మానము | ... | 03 |
| | శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | | |
| 3. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు | ... | 04 |
| 4. | ప్రభుత్వ బిల్లు : | ... | 25 |
| | తెలంగాణ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) బిల్లు, 2015 (ప్రతిపాదించబడినది) | | |
| 5. | లఘుచర్చ : | ... | 26 |
| | రాష్ట్రంలో విద్యుత్తు పరిస్థితి గురించి | | |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (మూడవ సమాగమపు రెండవ విడత సమావేశము – ఐదవ రోజు)

## సోమవారము, అక్టోబర్ 5, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమము

MR. SPEAKER: Please resume your seats. Now, Question Hour. Question No. 1121.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి (విద్యుత్ శాఖ మంత్రి): అధ్యక్షా, శ్రీమతి డి.కె. అరుణ, శ్రీమతి పద్మావతి రెడ్డి, శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి గొంగిడి సునీత, శ్రీమతి కోవా లక్ష్మి, శ్రీమతి బోడిగ శోభ ......

( సభలో ఉన్న అన్ని ప్రతిపక్ష పార్టీల సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల)(మైక్ లేకుండా) : రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చెయ్యాలి.

మిస్టర్ స్పీకర్ : ఇటీవల ఎన్నడూ లేనంతగా రెండు రోజుల పాటూ 13 గంటలు ఆ విషయంపై చర్చించుకున్నాము. అన్ని పార్టీల సభ్యులకు సరిపడా సమయాన్ని ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు సమాధానం ఇచ్చారు. అన్ని పార్టీల సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పారు. మనం బీఏసిలో, బిజినెస్ విషయంలో ఏకభిప్రాయానికి వచ్చాము. ఏ అంశంపై చర్చించాలనుకున్నామో ఆ అంశంపై చర్చ జరిగింది. I request all the Members to resume their seats.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు "లక్ష రూపాయల రుణమాఫీ ఒకేసారి చెయ్యాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు)

రెండు రోజులు ఆ అంశంపైనే చర్చించాము. 13 గంటల సేపు చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులకు సరిపడా సమయాన్ని ఇవ్వడం జరిగింది.

(INTERRUPTIONS)

I request the Hon'ble Members to please co-operate. ఆ సబ్జెక్ట్ అయిపోయింది. సభ సజావుగా జరగడానికి సహకరించండి. Please resume your seats.

శ్రీ టి. జీవన్ రెడ్డి (కొడంగల్) (మైక్ లేకుండా) : మనది ధనిక రాష్ట్రం సార్. లక్ష కోట్ల బడ్జెట్ పెట్టుకున్నాము.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం జవాబు చెప్పింది. ఒక సబ్జెక్ట్ మీద సుదీర్ఘ చర్చ జరిగింది, ప్రభుత్వం చెప్పదలచుకుంది చెప్పింది. మిగతా బిజినెస్‌ను అడ్డుకోవడం కరెక్ట్ కాదు. మనందరం బిఏసిలో .....

(INTERRUPTIONS)

గవర్నమెంట్ చెప్పదలచుకుంది చెప్పింది. మీరందరూ మాట్లాడారు.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్) (మైక్ లేకుండా) : రైతు రుణమాఫీని చేశామని ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం చేయగలిగిన విషయాల గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (మైక్ లేకుండా) : స్పష్టత లేదు సార్.

మిస్టర్ స్పీకర్ : ఆ సబ్జెక్ట్‌పై సంపూర్ణంగా చర్చ జరిగింది. మిగతా బిజినెస్‌ను జరపడానికి సహకరించండి. I request the Members to resume their seats. I am on my legs. This is my appeal. Jeevan Reddy garu, I am on my legs. I am requesting the Members to resume their seats. సభా గౌరవాన్ని నిలబెట్టడానికి నేను నిలబడి అపీల్ చేస్తున్నప్పుడు మీరు వినాలి. ఈ విధంగా అయితే సభ నడవడం కష్టం. I am again appealing. Please resume your seats. Now, Question Hour.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు)

రైతుల అంశంపై 13 గంటల పాటూ చర్చ జరిగింది. గవర్నమెంట్ చాలా స్పష్టంగా, వివరణాత్మకమైన సమాధానం ఇచ్చింది. That subject is over.

(INTERRUPTIONS)

I am again appealing. No discussion please.

(INTERRUPTIONS)

ఇంతకు మించిన చర్చ, ఇంతకు మించిన సమాధానం, ఇంతకు మించిన అవకాశాలు గతంలో ఎప్పుడూ జరగలేదు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, రైతు ఆత్మహత్యలు, దుర్భిక్ష పరిస్థితులపై సభలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నాము. క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేసి రెండు రోజులు ఏకదాటిగా చర్చించాము. తమరు కూడా చాలా ఉదారంగా అన్ని పక్షాలకు సమయాన్నిచ్చారు. చాలా మంది మాట్లాడారు. ప్రభుత్వం ఏమి చేయగలుగుతుందనే అంశంపై చాలా స్పష్టంగా చెప్పాము. ఈ సందర్భంగా ఇంకొక మాట చెప్పాలి. ఒక అంశంపై మేము ఒక విధానాన్ని చెబుతాము, అది జరిగి తీరాలి, అదే చెప్పాలి అనే వైఖరి ప్రజాస్వామ్యంలో కరెక్ట్ కాదు. ప్రభుత్వం తాను చేయగలిగేది చెప్పింది. మేము సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తామని చెప్పాము. మీరు ఇప్పటికిప్పుడు, ఈరోజే చెప్పాలి, ఇక్కడే చెప్పాలి అంటే ఎలా? మేము ఏమి చేయగలుగుతామో అదే చెబుతాము. ఏవో కోరికలు కోరి, అదే పెద్ద అంశం అంటే అది ఎంతవరకూ సమంజసం?

(అంతరాయం)

ఒక్క నిమిషం వినండి.

10.10 ఉ. అది వాళ్లే ఆలోచించుకోవాలి. డెమోక్రసీ ప్రకారం ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా చెప్పిన తరువాత అది నచ్చకపోతే డెమోక్రటిక్ ప్రాసెస్ ఉన్నది. You can always express your resentment. సభను జరగనివ్వం, మాకిదే ఏకసూత్ర కార్యక్రమం అంటే ఎలా? More than two-third Members are interested in running the House. కేవలం 1/3 సభ్యులు మాత్రం సభను జరగనివ్వం అంటే దానికి వేరే పద్ధతులు ఉంటాయి, అది వారే ఆలోచించుకోవాలి. All rights are reserved with you. In the process of democracy you can express your resentment. You are welcome to do that. కానీ మేం సభను జరగనివ్వం, ఇదే మాకు ఏకసూత్ర కార్యక్రమం అని అనుకుంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

(Interruptions)

మిస్టర్ స్పీకర్: సభ జరగాలని అప్పీల్ మాత్రమే చేశారు తప్ప చర్చలోకి వెళ్లలేదు. మీరు లేవనెత్తుతున్న అంశం మీద ఈ సభలో సుదీర్ఘంగా రెండురోజులపాటు చర్చ జరిగింది. ప్రభుత్వం దానికి వివరంగా సమాధానం ఇచ్చింది. దయచేసి క్వశ్చన్ అవర్ జరగనివ్వండి.

(కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి, సి.పి.ఐ, సి.పి.ఎం సభ్యుల నుంచి అంతరాయం)

ముఖ్యమంత్రి గారు సభ జరగడానికి సహకరించమని అప్పీలే చేశారు తప్ప ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్న సబ్జెక్టుకు సంబంధించి వివరాల్లోకి వెళ్లలేదు. ఎవరు కూడా మాట్లాడటానికి అవకాశం లేదు.

(కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి, సి.పి.ఐ, సి.పి.ఎం సభ్యుల నుంచి అంతరాయం)

జానారెడ్డి గారూ మీరు చాలా అనుభవజ్ఞులు, మీరు చాలా సభలను చూసినవారు. ఒకటే సబ్జెక్టు గురించి రెండు రోజుల పాటు మిగతా బిజినెస్ మొత్తం రద్దు చేసుకొని చర్చించుకున్న తరువాత కూడా మరలా అదే సబ్జెక్టును చర్చకు చేపట్టాలని అడగడం పద్ధతి కాదు. I request all the Members to co-operate. This is Question-Hour. Minister garu, please continue the answer.

(ఈ దశలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం దగ్గరికి వచ్చి "రైతు రుణాలను వెంటనే మాఫీ చేయాలి, లక్షరూపాయల రుణాన్ని ఏక మొత్తంలో ఒకేసారి మాఫీ చేయాలి" "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" "రైతు ఆత్మహత్యలను ఆపలేని ప్రభుత్వం వెంటనే నశించాలి" అంటూ ప్లకార్డులు చేబూని నినాదాలు చేయసాగారు)

(టి.డి.పి, బి.జె.పి, సి.పి.ఐ, సి.పి.ఎం, వై.ఎస్.ఆర్.సి.పి పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు వెల్‌లోకి వచ్చి "ప్రభుత్వం రైతు రుణ మాఫీ ఏకకాలంలో చెల్లించాలి" అని డిమాండ్ చేయసాగారు)

MR.SPEAKER: Please resume your seats. This House is there to discuss the issue. I request the Members to follow the Parliamentary procedures. సభను ఈ రకంగా అడ్డుకోవడం సత్‌సాంప్రదాయం కాదు. సభా సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత గౌరవ సభ్యులందరి మీద ఉన్నది.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: సభ సజావుగా జరుపుకోవడానికి సహకరించాలి.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: I am naming the Members who are disturbing the House.

(Interruptions)

I am naming the Members who are disturbing the House. I request the Minister for Legislative Affairs to move the motion.

శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, పదే పదే మీరు విజ్ఞప్తి చేసినప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేసినప్పటికి కూడా సభను అడ్డుకోవడమే లక్ష్యంగా, ఒక అజెండాతో వచ్చి ఇతర సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నందున తప్పనిసరి పరిస్థితులలో.........

## ప్రభుత్వ తీర్మానము

### శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

I beg to move:

"That under Sub-Rule (2) of Rule 340 of the Assembly Rules the

following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the remaining days of this Session:

Puvvada Ajay Kumar garu
D.K. Aruna garu
N. Bhaskar Rao garu
Mallu Bhatti Vikramarka garu
G. Chinna Reddy garu
J. Geeta
T. Jeevan Reddy garu
N. Padmavathi Reddy garu
T. Ram Mohan Reddy
C. Ram Mohan Reddy garu
S.A. Sampath Kumar garu
N. Uttam Kumar Reddy garu
C. Vamshichand Reddy
Komatireddy Venkat Reddy garu
Ramreddy Venkat Reddy garu
A. Gandhi garu
M. Gopinath garu
T. Prakash Goud garu
S. Rajender Reddy garu
A. Revanth Reddy garu
G. Sayanna garu
K.P. Vivekanand garu
G. Kishan Reddy garu
K. Laxman garu
N.V.S.S. Prabhakar garu
Chintala Ramachandra Reddy garu
P. Venkateswarlu garu
R. Ravindra Kumar garu
Sunnam Rajaiah garu
D. Madhava Reddy garu

MR. SPEAKER: Motion Moved. The question is:

"That under Sub-Rule (2) of Rule 340 of the Assembly Rules the

following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the remaining days of this Session:

Puvvada Ajay Kumar garu
D.K. Aruna garu
N. Bhaskar Rao garu
Mallu Bhatti Vikramarka garu
G. Chinna Reddy garu
J. Geeta
T. Jeevan Reddy garu
N. Padmavathi Reddy garu
T. Ram Mohan Reddy
C. Ram Mohan Reddy garu
S.A. Sampath Kumar garu
N. Uttam Kumar Reddy garu
C. Vamshichand Reddy
Komatireddy Venkat Reddy garu
Ramreddy Venkat Reddy garu
A.Gandhi garu
M. Gopinath garu
T. Prakash Goud garu
S. Rajender Reddy garu
A. Revanth Reddy garu
G. Sayanna garu
K.P. Vivekanand garu
G. Kishan Reddy garu
K. Laxman garu
N.V.S.S. Prabhakar garu

Chintala Ramachandra Reddy garu

P. Venkateswarlu garu

R. Ravindra Kumar garu

Sunnam Rajaiah garu

D. Madhava Reddy garu

(Pause)

The motion was adopted and the Hon'ble Members who were named by the Hon'ble Speaker were suspended from the service of the House for the remaining days of the Session.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యుడు శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి పోడియం దగ్గరికి వెళ్లి "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం" అనే నినాదం చేయసాగారు)

MR. SPEAKER: I appeal to the suspended Members to leave the House.

(Interruptions)

I appeal to the suspended Members to leave the House.

(తెలుగుదేశం పార్టీ సభ్యుడు శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం" అనే నినాదం చేయసాగారు)

MR. SPEAKER: I am requesting the suspended Members to leave the House. I am requesting the suspended Members to leave the House.

(Interruptions)

I am appealing to the suspended Members to leave the House. I request the suspended Members to leave the House.

(At this juncture, the suspended Hon'ble Members were carried out of the House by the Marshals.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్. మినిస్టర్ ఫర్ ఎనర్జి.

### 10.20 ఉ. దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు

ప్రశ్ననెం. 21(1121)

సర్వశ్రీ/ శ్రీమతి అరుణ డి.కె (గద్వాల్), పద్మావతి రెడ్డి నలమల్ (కోదాడ), కొండా సురేఖ (వరంగల్–ఈస్ట్), గొంగిడి సునీత (ఆలేరు), కోవా లక్ష్మి (ఆసిఫాబాద్), బొడిగ శోభ (చొప్పదండి) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 2014–15వ సంవత్సరంలో దీపం పథకం క్రింద వ్యక్తులకు మంజూరుచేసిన గ్యాస్ కనెక్షన్ల జిల్లా వారీ వివరాలేమిటి;

ఆ) సదరు పథకం క్రింద లబ్ధిదారుల గుర్తింపు కోసం అనుసరించిన ప్రమాణాలేమిటి?

ఇ) లబ్ధిదారులందరి వర్తింపు కోసం తీసుకున్న చర్యలేమిటి?

ఇంధన శాఖ మంత్రి (ఆర్థిక శాఖ మంత్రి తరపున) ( శ్రీ జి. జగదీశ్‌రెడ్డి):- అ) 2014-15 వ సంవత్సరానికి దీపం పథకం క్రింద ప్రభుత్వ 625000 ఎల్‌పిజి కనెక్షన్లను మంజూరు చేసింది. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 50000 |
| 2 | హైదరాబాద్ | 75000 |
| 3 | కరీంనగర్ | 95000 |
| 4 | ఖమ్మం | 50000 |
| 5 | మహబూబ్‌నగర్ | 70000 |
| 6 | మెదక్ | 50000 |
| 7 | నల్గొండ | 60000 |
| 8 | నిజామాబాద్ | 45000 |
| 9 | రంగారెడ్డి | 70000 |
| 10 | వరంగల్ | 60000 |
| | మొత్తం | 625000 |

ఆ) ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు వంటి పేద వర్గాలకు చెందిన మహిళలు, వారి రోజువారి గృహ వినియోగం కోసం వాస్తవంగా కనెక్షను అవసరమైనప్పటికీ, సిలెండర్, రెగ్యులేటరు కోసం డిపాజిట్ చెల్లించే స్థితిలో లేని వారు దీపం కనెక్షన్ మంజూరు కోసం అర్హులై వుంటారు. ఎంపికలో స్వయం సహాయక గ్రూపులు(ఐకెపి)- గ్రామీణ, పట్టణ గ్రూపులకు ప్రాధాన్యతను ఇవ్వడమయింది.

ఇ) లబ్ధిదారులందరినీ వర్తింపచేయడానికి తీసుకున్న చర్యల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీమతి జి.సునీత: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లోని అనేకమంది ప్రజలు ఉపాధి హామి పథకం వచ్చిన తరువాత మరియు ఈ మధ్య కాలంలో వర్షాలు కూడా కురియడం వల్ల అందరూ కూడా చేనుల్లోకి వెళ్లి పనిచేసుకునే పరిస్థితి ఉంది. గణాంకాల ప్రకారం చూసినా పురుషుల కంటే స్త్రీలే అధికంగా ఉపాధి పొందుతున్నారనే విషయం తెలుస్తోంది. ఈ సందర్భంలో అలాంటి వాళ్లకి వెసలుబాటుగా 'దీపం పథకం' క్రింద వంట గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడమనేది చాలా హర్షణీయమైన

విషయం. లబ్ధిదారుల ఎంపికలో అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గతంలో ఆ కుటుంబం వారు కనెక్షన్‌ని పొందారని కార్డులో చూపించినప్పటికి, ఆ కుటుంబంలోని కొడుకు పెళ్లైన తరువాత వేరుగా ఉన్న సందర్భంలో ఆ కోడలికి 'దీపం పథకం' వర్తిస్తుందా లేదా అనే విషయాన్ని తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. జిల్లాలకు మీరు కేటాయించిన కనెక్షన్ల కంటే అధిక సంఖ్యలో లబ్ధిదారులు ఉంటే ఏ పద్ధతిని అనుసరిస్తారనే విషయాన్ని కూడా తెలియజేయాలని, ఈ లబ్ధిదారుల ఎంపికలో వికలాంగ మహిళలకు, ఒంటరిగా పనిచేసుకుని బ్రతికే మహిళలకు మొదటి ప్రాధాన్యత, రెండోవ ప్రాధాన్యతగా వితంతువులకు ఇవ్వాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి బి.శోభ : అధ్యక్షా, అందరికి నమస్కారాలు. 'దీపం పథకం' ద్వారా తెలంగాణ ప్రభుత్వం పేద మహిళలకు వంట గ్యాస్ కనెక్షన్లను ఇస్తున్నది. రాష్ట్రంలో కట్టెల మీద వంట వండుతూ బాధపడుతున్న ఎన్నో కుటుంబాల వాళ్లందరు దీపం పథకం ద్వారా మా కష్టాలు పోతాయని ఆనందంగా ఉన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఎన్ని దీపం పథకం కనెక్షన్లు ఇవ్వగలుతాం, మహిళా గ్రూపుల్లోని సభ్యురాళ్లకు మాత్రమే గ్యాస్ కనెక్షన్లను ఇవ్వగల్గుతామా లేదా గ్రూపుల్లో లేని మహిళలకు కూడా ఇవ్వగల్గుతామా అనే సరైన సమాచారాన్ని ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు సునీత గారు 'దీపం పథకం' లబ్ధిదారుల ఎంపికలో మొదటి ప్రాతిపదికగా వికలాంగ మహిళలకు, రెండవ ప్రాతిపదికగా వితంతువులకు ఇవ్వాలని చాలా మంచి సూచనను అందజేశారు. తప్పకుండా వారి సూచనలు పరిగణలోకి తీసుకొని, అదేపద్ధతిలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము. ఎటువంటి పక్షపాత వైఖరి లేకుండా, చాలా పారదర్శకంగా గ్రామాల్లో అర్హులైన పేదలను గ్రామ సభల ద్వారాఎంపిక చేయాలని ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పడం జరిగింది. ఏ ప్రభుత్వ పథకమైన అర్హులైన, అవసరమైన నిరుపేదలకే మరియు అభాగ్యులకే మొట్టమొదటగా చేరవలసింది. లబ్ధిదారులను పారదర్శకంగా గ్రామ సభల ద్వారానే ఎంపిక చేస్తున్నాము. ఐకెపి మహిళలకే దీపం కనెక్షన్లు అందచేస్తారా మిగతా అందరి మహిళలకు కూడా అందచేస్తారని గౌరవ సభ్యురాలు శోభగారు అడిగడం జరిగింది. ముఖ్యమంత్రి గారు స్యాచురేషన్ మోడ్‌లో ఎంత మందికి అవసరమో అందరికి కూడా ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ఆయిల్ కంపెనీలతో మాట్లాడటం జరిగింది. ఎన్ఎఫ్ఎస్ఐ యాక్ట్ ప్రకారం గతంలో 18లక్షల కనెక్షన్లు డిమాండ్ ఉంది. కానీ, ఆదాయ పరిమితిని పెంచిన తరువాత గతానికి తోడుగా మరో 32లక్షల కనెక్షన్లు అవసరం అయ్యాయి. ఈ విధంగా మొత్తం 48 లక్షల కనెక్షన్లు అవసరం ఉన్నాయి. 2014-15 సంవత్సరంలో 6.5లక్షల కనెక్షన్లను ఇవ్వడానికి ప్రయత్నం చేశాము, మార్చి వరకు పూర్తి చేయడానికి అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే సంవత్సరానికి 3.5 లక్షల కనెక్షను టార్గెట్‌గా చేసుకొని పనిచేస్తున్నాము. ఆయిల్ కంపెనీలను సిఎస్ఆర్ లో భాగంగా కనెక్షన్లను ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు కోరగా ఇప్పటికే బిపిసిఎల్ కంపెనీ వారు ముందుకు వచ్చి చర్యలు ప్రారంభించారు. అదేవిధంగా హెచ్‌పిసిఎల్, ఐఓసిఎల్‌వారు కూడా సిఎస్ఆర్‌ను ఫైనల్ చేసుకొని ముందుకు వస్తారని ఆశిస్తున్నాము. ఈ రాష్ట్రంలో అర్హులై, అవసరమున్న ప్రతి ఒక్కరికి కూడా ఈ కనెక్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. కంపెనీల సామర్థ్యాన్ని, వారికి కున్న ఔట్‌లెట్‌ల ఆధారంగా వారు చేయగల సర్వీసును బట్టి తప్పకుండా అంచెలవారిగా క్రమక్రమంగా సభ్యులు కోరిన విధంగా వికలాంగులు, వితంతువులు,సమాజంలో అట్టడగున ఉన్న నిరుపేదలను నిజమైన అర్హులను గుర్తిస్తు ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికి కనెక్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, దీపం కనెక్షన్ మహిళలకు వరం లాంటింది. అర్హులైన ప్రతి ఒక్కరికి కనెక్షన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ స్కీములో కనెక్షన్ తీసుకునే వారు ఖచ్చితంగా స్టౌవ్‌ను కూడా తీసుకోవాలనే ఒక నిబంధన ఉన్నందున కొత్త స్టౌను కొనలేని వారు, అంతకు ముందే పాత స్టౌ ఉన్నవారు స్టౌను కొనలేక ఇబ్బందులు పడుతున్నందున ఈ నిబంధనను సడలింపు చేయడానికి కృషిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, సభ్యురాలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఖచ్చితంగా స్టౌను కొనాలనే నిబంధన ఏమీ లేదు. అది ఆప్షన్ మాత్రమే. పట్టణాలకు, దూర ప్రాంతాలకు వెళ్లి స్టౌని కొనుగోలు చేయడం ఇబ్బంది అవుతుందని అందుబాటులో పెట్టడం జరిగింది. కానీ, ఖచ్చితంగా కొనలనే నిబంధన ఏమీ లేదు. కానీ, ఇంకా ఎక్కడైనా కంపల్సరీగా స్టౌను కొనలనే నిబంధనను పెట్టినట్లైతే దానిని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లైతే తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

**10.30 ఉ.** | **పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు**

ప్రశ్న నెం.22(1053)

సర్వశ్రీ అనుముల రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి), దయాకర్‌రావు ఎర్రబెల్లి (పాలకుర్తి), ఎస్.రాజేందర్ రెడ్డి,

రవీంద్రకుమార్ రమావత్(దేవరకొండ–ఎస్‌టి), గాదరి కిశోర్‌కుమార్ (తుంగతుర్తి), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి) , అల్లా వెంకటేశ్వర రెడ్డి (దేవరకద్ర), పుట్టా మధుకర్ (మంథని), చల్లా ధర్మా రెడ్డి (పరకాల ), రాంరెడ్డి వెంకట రెడ్డి (పాలేర్), భట్టి విక్రమార్క మల్లు (మధిర), జీవన్ రెడ్డి తాటిపర్తి (జగిత్యాల), జెట్టి గీత , తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, సున్నం రాజయ్య (భద్రాచలం) – గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పెండింగులో వున్న సాగునీటి ప్రాజెక్టులు ప్రస్తుతం ఏ దశలో వున్నాయి?

ఆ) ప్రాజెక్టులను పూర్తి చేయడంలోని జాప్యం వల్ల వ్యయంలో క్రమంగా పెరుగుదల ఏర్పడుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకోదలచిన చర్య ఏమిటి?

**సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు (శ్రీ టి. హరీష్ రావు):–** అ) పెండింగులో వున్న / కొనసాగుతున్న 27 ప్రాజెక్టుల దశను తెలిపే జాబితాను సభా సమక్షంలో వుంచడమయింది.

ఆ) జాప్యానికి కారణమయ్యే అంశాల పరిష్కారం కోసం చర్యను తీసుకోవడమవుతున్నది. అంటే

ఎ) భూసేకరణ

బి) అటవీ అనుమతులు

సి) రైల్వే / రోడ్డు క్రాసింగ్‌లు

పై అంశాల దృష్ట్యా జరిగిన జాప్యం వల్ల పనుల విషయంలో పెరుగుదలను పూరించడానికి ధరల సర్దుబాటు సహాయం పరిశీలనలో ఉంది.

ఇ) ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం కోసం ధరల సర్దుబాటు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వ స్థాయిలో తుది రూపమిచ్చే దశలో వున్నాయి.

**ONGOING PROJECTS EXPENDITURE, IP CREATION (L..A.Q.No.1053 (S))**

| Sl.No. | Name of the Project | Admn. Sanction of the Project (Rs Crs.) | Cum. Exp. 09.09.2015 (Rs Crs.) | IP Contemplated (in Acres) | | IP Created (in Acres) Since inception of the Project upto 09/2014 | | Financial % of Progress |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | New IP | Stab. | New IP | Stab. | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | **Major Projects** | | | | | | | |
| 1 | AMR SLBC Project | 5811.43 | 4664.44 | 379787 | 0 | 222035 | 0 | 80 |
| 2 | JCR DLIS | 9427.73 | 7609.71 | 543750 | 0 | 109760 | 0 | 81 |
| 3 | Rajiv Sagar - Dummugudem LIS | 1681.00 | 838.70 | 200000 | 0 | 0 | 0 | 50 |
| 4 | Indira Sagar - Rudramkota - Dummugudem LIS | 1203.89 | 696.49 | 132657 | 0 | 0 | 0 | 58 |
| 5 | SRSP - II | 1043.14 | 923.29 | 397949 | 0 | 292872 | 0 | 89 |
| 6 | Sripadasagar – Yellampally LIS | 4942.57 | 4194.14 | 178700 | 30000 | 0 | 30000 | 85 |
| 7 | Kaleshwaram LIS | 632.00 | 263.59 | 45000 | 0 | 0 | 0 | 42 |
| 8 | Indiramma Flood Flow Canal from SRSP | 4729.26 | 3686.85 | 220000 | 0 | 0 | 0 | 78 |
| 9 | Mahathma Gandhi - Kalwakurthy LIS | 2990.00 | 2897.74 | 340000 | 0 | 13000 | 0 | 97 |
| 10 | Koilsagar LIS | 458.25 | 400.16 | 38250 | 12000 | 0 | 0 | 87 |
| 11 | Rajiv - Bhima LIS | 2158.40 | 2145.29 | 203000 | 0 | 12000 | 0 | 99 |
| 12 | Jawahar – Nettempadu LIS | 1862.73 | 1859.18 | 200000 | 0 | 2300 | 0 | 100 |
| 13 | Singur Project | 121.67 | 83.56 | 40000 | 0 | 0 | 0 | 69 |
| | **Sub Total** | **37062.07** | **30263.14** | **2919093** | **42000** | **651967** | **30000** | |
| | **Medium Projects** | | | | | | | |
| 14 | Kinnerasani canals | 36.82 | 33.59 | 10000 | 0 | 3000 | 0 | 91 |
| 15 | Palemvagu Project | 173.29 | 196.68 | 10132 | 0 | 5000 | 0 | 100 |
| 16 | Modikuntavagu Project | 124.60 | 60.11 | 13591 | 0 | 0 | 0 | 48 |
| 17 | Gollavagu Project | 83.61 | 86.19 | 9500 | 0 | 2000 | 0 | 100 |
| 18 | Ralivagu Project | 33.30 | 48.26 | 3280 | 0 | 2000 | 0 | 100 |
| 19 | Neelwai Project | 138.27 | 120.06 | 13000 | 0 | 0 | 0 | 87 |
| 20 | Sri Komaram Bheem Project | 450.14 | 475.62 | 45500 | 0 | 8500 | 0 | 100 |
| 21 | Peddavagu near Jagannathpur | 124.64 | 83.28 | 15000 | 0 | 0 | 0 | 67 |
| 22 | Mathadivagu Project | 50.40 | 59.82 | 8500 | 0 | 6900 | 0 | 100 |
| 23 | Choutapally Hanumanthareddy LIS | 75.14 | 67.17 | 11625 | 0 | 7641 | 0 | 89 |
| 24 | Lendi Project | 263.89 | 224.07 | 22000 | 0 | 0 | 0 | 85 |
| 25 | Flood Banks (Khammam & Warangal) | 246.87 | 73.78 | - | - | | | 30 |
| | **Sub Total** | **1800.97** | **1528.62** | **162128** | **0** | **35041** | **0** | |
| 26 | Pranahitha-Chevella LIS | 38500.00 | 9620.24 | 1640000 | 0 | 0 | 0 | 25 |
| 27 | P. V. Narasimha Rao Kanthanapally Sujala | 10409.00 | 94.71 | 0 | (750000) | | | 1 |
| | **Sub Total** | **48909.00** | **9714.95** | **1640000** | | | | |

శ్రీ జి. కిశోర్ కుమార్ : అధ్యక్షా, పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి గత ప్రభుత్వాలు అవలంబించినటువంటి తీరు వల్లనో, రేట్ల ఎస్కలేషన్ ద్వారానో భూసేకరణకు సంబంధించిన అంశం పెండింగ్‌లో ఉందనే విషయంలో మంత్రి గారు సభకు స్పష్టత ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా వారిని అడుగుతూ, ప్రత్యేకంగా మా నియోజక వర్గంలో ఉన్న ప్రాజెక్టుల విషయాలు గతంలోనే ఇరిగేషన్ శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మోత్కూరుకు

సంబంధించిన కాలువ కానివ్వండి, షాద్ నగర్‌కి సంబంధించిన ఆసిఫ్ నగర్ కాలువ కానివ్వండి, మిగతా నాలుగు మూలలా ఉన్నటువంటి ఎస్ఆర్ఎస్‌పి కాలువలు పూర్తి అయినప్పటికీ కేవలం జల యజ్ఞం పేరుతో గతంలో కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చే విధంగా పనులు జరిగాయి కబట్టే, ఆ పూడిక తీసి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా కేవలం ఒకే ఒక సారి మా దగ్గర గాటు వచ్చిన సందర్భం సభ దృష్టికి తీసుకు వస్తూ, శాలి గౌరారం మండలం ఆసిఫ్ నగర్‌కి సంబంధించి గత ప్రభుత్వంలో రూ.11కోట్లతో ఎస్టిమేషన్ పంపిస్తే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో రూ.11కోట్లు అవసరమని చెప్తే, రూ.50లక్షలు చెల్లించి మరమత్తులు చేయమని చెప్పినట్లుగా మా దృష్టికి వచ్చింది. అది దాదాపు ఇప్పటి రేట్ల ప్రకారం రూ.14కోట్లకు వచ్చే అవకాశం ఉందని తెలియజేస్తున్నాము. చాలా తక్కువ భూసేకరణ సమస్య నడుస్తూ ఉంది. ఇప్పటికే మంత్రులు మూడు దఫాలుగా సమీక్ష జరిపినందున పురోగతి ఉంది. అత్యంత తొందరగా దానిని పూర్తి చేయగలిగితే ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో రూ.850కోట్లు ప్రభుత్వం రిలీజ్ చేసినట్లుగా చెప్తున్నారు. వాటి విషయంలో, భూసేకరణ విషయంలో పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి గతంలో ఉన్న రేట్లకు ప్రస్తుతం ఉన్న రేట్లకు వ్యత్యాసం ఉన్నందున కాంట్రాక్టర్లు పనులు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. కాబట్టి, ఈ విషయాల పట్ల మంత్రి గారు స్పష్టత ఇస్తే బాగుంటుందని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చింతా ప్రభాకర్ : అధ్యక్షా, ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వాల్లో మొబలైజేషన్ అడ్వాన్స్ క్రింద ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని గతంలో చెప్పడం జరిగింది. కానీ, ఈరోజు ఏ ప్రాజెక్టు పూర్తి కాక 27 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండడం, దానికి సంబంధించి, రైతులకు సంబంధించిన ఇబ్బందులను దాటవేయడానికి మాట్లాడడం జరుగుతోంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్య మంత్రి గారు తెలంగాణ సాధించడానికి నీళ్లు, నిధులు నియామకాలు అన్నింటిలో అన్యాయం జరిగిందని తెలంగాణ ప్రజలందరూ ముక్త కంఠంతో పోరాడిన తర్వాత తెలంగాణ సాధించుకున్నాము. సాధించుకున్న తెలంగాణలో ప్రాజెక్టులు లేవు. కాబట్టి, సమగ్ర నీటి సమస్యను పరిష్కరిస్తూ, 27 ప్రాజెక్టులకు సంబంధించి, సంవత్సరానికి రూ.25వేల కోట్లు ఖర్చు పెట్టి ఈ ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులను ఆదుకుంటానని గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. మంత్రి గారు కూడా అదే రకంగా చెప్తున్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రాంతంలో మెదక్ జిల్లాలో ప్రాజెక్టులనేవి లేని కారణంగా, మెదక్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల ద్వారా రైతులను ఏ రకంగా ఆదుకుంటారని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పుట్టా మధుకర్ : అధ్యక్షా, నాకు రెండవ సారి మాట్లాడే అవకాశం వచ్చింది. కానీ కాంగ్రెస్ వాళ్లు సభలో లేరు. మా జిల్లాలో 2009వ సంవత్సరంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ని ప్రారంభించారు. ఎల్లంపల్లి నుండి 2టిఎంసి నీటిని తీసుకుని వస్తామని 2009సంవత్సరంలో చెప్పినా నేటి వరకు ఆ ప్రాజెక్టులకు సంబంధించి పనులు జరగలేదు. పైపులు మాత్రం రోడ్ల మీద ఉన్నాయి. ఒక్క ఎకరం ల్యాండ్ కూడా అక్వైర్ చేయలేదు. నేను కాంగ్రెస్ వాళ్ల గురించి ఎందుకు మాట్లాడాలని అనుకున్నానంటే "దొంగే దొంగ" అన్న చందంగా వాళ్ల వ్యవహారం ఉంది. రైతులను పూర్తిగా పట్టించుకోకుండా ఈరోజు అధికారం పోగానే రైతుల గురించి మాట్లాడుతుంటే జాలిగా ఉంది.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం క్రింద మొబలైజేషన్ అడ్వాన్సులు కోట్ల రూపాయలు దండుకున్నారు తప్ప ఏ పని జరగలేదు. గౌరవ మంత్రి గారు హరీష్ రావు గారు రివ్యూ చేశారు. ఇప్పటికే 3625 ఎకరాలకు గాను 618 ఎకరాల ల్యాండ్‌ను అక్వైర్ చేయడం జరిగింది. ఫారెస్ట్ క్లియరెన్సు స్టేజ్-2 రావాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై మంత్రి గారు శ్రద్ధ చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎల్లంపల్లి నుండి 2టిఎంసి వాటర్ రావడానికి 13000 ఎకరాలకు ఇవ్వాల్సి ఉంది కనుక దాదాపు 100 ఎకరాలకు ల్యాండ్ అక్విజిషన్ చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మంత్రి గారు ఆదేశాలు ఇచ్చారని చెప్తున్నారు. కానీ, ఇంకా నత్త నడకన పనులు నడుస్తున్నందున మంత్రి గారు వీటి మీద చొరవ చూపించాలని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రాజెక్ట్ వలన 4,5 మండలాల్లో 50వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. కాబట్టి ఈ విషయంపై శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను. కాంగ్రెస్ వాళ్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్న వాళ్లకు ఈ ప్రభుత్వం గురించి కనీసం మాట్లాడే అర్హత లేదని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ చల్లా ధర్మా రెడ్డి : అధ్యక్షా, నిజానికి ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న మరియు ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయి, ఏ దశలో ఉన్నాయి, లేటు చేయడం వలన ఎంత ధరలు పెరుగుతున్నాయి, వాటి విషయంలో యాక్షన్ ప్లాన్ ఏమిటని తమరి ద్వారా అడుగుతున్నాను. ఇప్పటి వరకు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ జరిగిందా, లేక ఇప్పటి రేట్ల ప్రకారం ఏమైనా కసరత్తు చేస్తున్నారా, రైతులకు రేట్లు పెంచి ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా,

ఈ ప్రాజెక్టులు చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది, బడ్జెట్ ఎంత పెరుగుతుంది తెలియ పరచాలని తమరి ద్వారా అడుగుతున్నాను. Price escalation ఇస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుంది, అది కూడా ప్రాజెక్టులు re-design చేయడం వలన రేటు ఏమైనా తగ్గుతుందా లేక పెరుగుతుందా తమరి ద్వారా తెలియజేయాల్సిందిగా కోరుతునాను. నాకు మరొక 5-10 నిమిషాలు మాట్లాడడానికి సమయం ఇవ్వాలని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు ఆంధ్ర పాలకులు చేసిన...

మిస్టర్ స్పీకర్ : ధర్మారెడ్డి గారూ మంత్రి గారి ద్వారా సమాధానం అవసరమైన ప్రశ్న వేయండి.

శ్రీ చల్లా ధర్మా రెడ్డి : అధ్యక్షా, ఈ మాటలతో కొన్ని సంబంధిత విషయాలు వస్తాయి. మన ప్రాజెక్టులు లేటు అవడానికి గల కారణాలు కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నిజానికి 60ఏళ్ల మోసాలకు ఈ పనికి రాని ప్రాజెక్టులే నిదర్శనమని నేను తెలియ పరుస్తున్నాను. తెలంగాణకు సంబంధించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు ప్రాజెక్టులను కట్టడం కొరకు. . .

మిస్టర్ స్పీకర్ : డీవియేషన్ వద్దు.

శ్రీ చల్లా ధర్మా రెడ్డి : అధ్యక్షా, సరే గత పాలకులు ఎందుకు చేయలేకపోయారు, ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ నిర్లక్ష్యం చేసి వాళ్ల ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడం కూడా జరిగింది. ఆ వివరాలు కూడా తెలియజేయాల్సిందిగా కోరుతునాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి): అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులకు సంబందించి చర్చ జరుగుతున్న సందర్భంలో కరీంనగర్ జిల్లా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కి సంబంధించి కొన్ని విషయాలు, వివరాలు సభ, మంత్రిగారు మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో నేను మాట్లాడుతున్నాను. గత 10సంవత్సరాల క్రితం చేపట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు.

**10.40 ఉ.** అధ్యక్షా, ఆర్ అండ్ ఆర్ పాలసీకి సంబంధించి వారికి చెల్లించవలసిన డబ్బులు, ఆర్ అండ్ ఆర్ కాలనీల స్ట్రక్చర్ వ్యాలుయేషన్‌కి సంబంధించిన సర్వే ఇవన్నీ కూడా చాలా పెండింగ్‌లో ఉన్నాయి. కొంత మంది ఇందులో చాలా తప్పులు జరిగాయని రీ సర్వే చేయాలని రిక్వెస్ట్ చేసారు. గతంలో అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం, పట్టించుకోకపోవడంతో ఇవన్నీ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నిటినీ కూడా ఒక ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఒక రివ్యూ ఏర్పాటు చేసి వీటన్నిటినీ చర్చించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి కడెం నిండిన తరువాత నీళ్లు వదిలిపెట్టినప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లు మూయడం జరిగింది. గేట్లు మూయడం వల్ల ప్రక్కనే ఉన్న కొత్తపేట గ్రామం మొత్తం కూడా నీళ్లమయమైంది. మంత్రి గారితో మాట్లాడి ఒక గేటును తెరిపించడం జరిగింది. ఎల్లంపల్లి గ్రామస్థులను రిక్వెస్ట్ చేసి, దాదాపు సగం భాగం గ్రామ జనాభాను తరలించడం జరిగింది. కానీ వారికి కొన్ని సమస్యలున్నాయి. హౌస్ సైట్స్ ఇచ్చారు, కానీ స్ట్రక్చర్ వాల్యుయేషన్‌కి సంబంధించి డబ్బులు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ గ్రామాన్ని పూర్తిగా షిఫ్ట్ చేయాలి ఎందుకంటే ప్రమాద స్థితిలో ఉంది. 2010 డిసెంబరు నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ పాలసీ వర్తిస్తుందని, జీ.ఓ. అమలు చేయడం జరిగింది. కాని జీ.ఓ. అమలులో చాలా అవకతవకలు ఉన్నాయి. దయచేసి మంత్రి గారిని కోరుతున్నాను. ఈ రివ్యూలో ఎంతో మంది యువకులకు మేలు జరిగే అవకాశం ఉంది. వారు చాలా బాధ పడుతున్నారు. అదే విధంగా ధర్మపురి మండలానికి సంబంధించి చివరి గ్రామం వెలకటూరి మండలానికి ఆనుకుని ఉన్న పాశిగాము గ్రామం కాంటూర్ లెవెల్‌కి చాలా దగ్గరలో ఉన్నది. గతంలో ఎందుకు నిర్లక్ష్యం జరిగిందో తెలియదు, ఇది లో లెవెల్‌లో ఉన్నది. గోదావరిలోకి ఎక్కువగా నీళ్లు వస్తే ఇళ్లన్నీ కూడా మునిగిపోయే అవకాశం ఉంది. గ్రామస్థులు నాకు ఫోన్ చేశారు, పూర్తిగా నీళ్లు ఇళ్ల వద్దకు వస్తున్నాయని, 40 ఇళ్లను మనం అక్కడ నుంచి షిఫ్ట్ చేస్తే, ఆ గ్రామాన్ని సురక్షితంగా ఉంచే అవకాశం ఉంటుంది. ఈ రెండు, మూడు విషయాలను గౌరవ మంత్రి గారు తప్పకుండా రివ్యూ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వర రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పినట్లు మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఒక అపోహ ఏర్పడింది. 2004 సంవత్సరంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాని స్టేజ్‌లో ఉన్నాయి. జిల్లా ప్రజల అపోహ ఏమిటంటే తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2004 సంవత్సరంలో మొదలుపెట్టినా నిజాయితీగా ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలనే చిత్తశుద్ధి గత ప్రభుత్వాలకు లేక పోయింది. కనుక పది సంవత్సరాలుగా పూర్తి కాని స్థితిలో ప్రాజెక్టులు ఉన్నాయి. గౌరవ మంత్రి గారిని నాలుగైదు సార్లు మా జిల్లాకు తీసుకు వెళ్లాము. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్ల చిక్కుముళ్ల వల్ల, ఇబ్బందుల వల్ల, ఇంత సమయం పడుతోంది. మా నియోజక వర్గంలో ఉన్న కోయిలసాగర్, శంకర సముద్రం నేను, మంత్రి గారు అందరూ కలిసి పర్యటించాము. గత ప్రభుత్వాలు 2009-2014 వరకు తట్టెడు మట్టి కూడా తీయలేదు. నామ్ కే వాస్తే ఈ

ప్రాజెక్టులను మొదలు పెట్టారనీ, ప్రాజెక్టులు ఏళ్ల తరబడి నిర్మిస్తూ ఉండాలనే కుట్రతో వీటిని మొదలు పెట్టారని ప్రజలందరూ అనుకుంటున్నారు. కానీ పాలమూరు జిల్లా ప్రజలకు నమ్మకం ఉంది. కల్వకుర్తి ప్రాజెక్టుకు వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, నాలుగు రిజర్వాయర్లు నిర్మిస్తే, నాలుగు టి.ఎమ్.సిల నీళ్లు ఉన్నాయి. గౌరవ ముఖ్య మంత్రి గారు పాలమూరు ఎత్తిపోతల పథకం తీసుకుంటే 60-70 టి.ఎమ్.సి.ల నీటిని నిల్వ చేసే కెపాసిటీ ఉన్న రిజర్వాయర్ ఇప్పుడు ఎలా నిర్మించుకోగలుగుతున్నాము. గతంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం కుట్రల వల్లనా, లేక అవకాశం లేక కట్టలేకపోయారా అన్నది చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. జిల్లాల్లో జరుగుతున్న ప్రాజెక్టుల గురించి కాంట్రాక్టర్ల ఎవరైతే నిజాయితీతో పని చేస్తున్నారో, వాళ్లకు జీ.ఓ.నెం.13 ప్రకారం ఎస్కలేషన్ అమలు చేస్తున్నా, కావాలని కొద్ది మంది డిలే చేస్తున్నారు ఈ కాంట్రాక్టర్లపై సీరియస్‌గా చర్యలు తీసుకుని ప్రాజెక్టులు పూర్తి చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, నా పేరు లేకపోయినా నన్ను ప్రశ్న వేసేందుకు అనుమతించినందుకు మీకు అభినందనలు తెలుపుతున్నాను. మంత్రి గారు చెప్పిన 22 ప్రాజెక్టులు చాలా వరకు పూర్తి కాని పరిస్థితిలో ఉన్నాయి. కనుక వీటిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలో ఉన్న ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ఈ రెండు ప్రాజెక్టులు గత కాంగ్రెస్ పాలనలో అవినీతితో భూమిలో పాతి పెట్టిన పైపులు ఈ రోజు వృథాగా ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్టులను మన తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో, మిగతా జిల్లాల్లో కూడా ప్రాజెక్టులు పూర్తి చేసేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉందా? పూర్తి చేస్తే వందల మంది రైతులకు ఉపయోగపడే అవకాశం ఉంది. వీటిపై వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కొత్తగూడెం నియోజక వర్గంలో కిన్నెరసాని ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టును 15వేల ఎకరాల వ్యవసాయ భూమికి అనుసంధించి, నీళ్లు ఇస్తామన్నారు. బూర్గంపహాడ్ మండలంలో కెనాల్ త్రవ్వారు కానీ, అనేక మంది రైతులకు కిన్నెరసాని నుంచి నీళ్లు అందించే పరిస్థితి లేదు. ఈ కెనాల్‌కి నీళ్లు ఇచ్చినట్లయితే సుమారు 10వేల ఎకరాల వ్యవసాయ భూమికి ఉపయోగపడే అవకాశం ఉంది. గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారు కిన్నెర సాని ద్వారా నీళ్లు ఇవ్వాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా విషయాలపై అడిగారు. మీ అధ్యక్షతన జరిగిన బి.ఏ.సి. సమావేశంలో గౌరవ ముఖ్య మంత్రి గారు నూతన ఇరిగేషన్ విధానంపై సభలో లోతైన చర్చ జరగాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ విధానం ఏ రకంగా ఉండబోతుందన్న విషయాన్ని మనం చర్చించబోతున్నాము. ఈ విషయంపై మీరందరికీ కూడా మాట్లాడే అవకాశం ఉంటుంది. లోతైన చర్చ జరిపేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ రోజు ఉన్న ప్రశ్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది, దానికి గల కారణాలు, వివిధ సభ్యులు అడగడం జరిగింది. దీనిలో ముఖ్యంగా గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 13 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, 12 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఇ.పి.సి. విధానంలో చేపట్టడం జరిగింది. ప్రాజెక్టులను చేపట్టినప్పుడు ఉన్న ఉత్సాహం కొనసాగించడంలో శ్రద్ధ చూపక పోవడం వల్ల, భూసేకరణ వల్ల, అటవీ అనుమతుల వల్ల, రైల్వే, ఎన్.హెచ్. రోడ్డు క్రాసింగ్ విషయంలో తీవ్రమైన జాప్యం జరిగింది. అనేక రకమైన మార్పులు రావడం వల్ల ఎస్.ఎస్.ఆర్., కంట్రోల్ బ్లాస్టింగ్‌లో, డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్‌లో, క్వాంటిటీ వేరియేషన్‌లో దాదాపు పది సంవత్సరాలు ఆలస్యం జరిగింది. అనేక రకాలైన కారణాల వల్ల ఈ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఎంత డ్రైవ్ చేసినప్పటికీ కూడా కాంట్రాక్టర్లు ముందుకు పోనటువంటి పరిస్థితి ఉంది. పెండింగ్ ప్రాజెక్టుల్నీ వేగంగా పూర్తి చేసి, ఆయకట్టును అందించాలనే ఉద్దేశంతో, ఈ విషయమై క్యాబినెట్‌లో చర్చించినప్పుడు, గౌరవ కడియం శ్రీహరి ఛైర్మన్, ఈటల రాజేందర్ గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు, నాతో కలిపి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని నియమించి లోతైన అధ్యయనాలు జరుపడానికి ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

**10.50 ఉ.** పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి కావాలనే ఉద్యేశంతో ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఎక్స్‌కలేషన్ ద్వారా ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే దాదాపు రూ.2700 కోట్లు నుంచి రూ.3000 కోట్లుతో 25 ప్రాజెక్టులను అదనపు భారంతో మనం పూర్తి చేయాలి. లేదా వీటిని రద్దు చేసుకొని కొత్తగా టెండర్లను పిలుచుకున్నామనే ప్రయత్నం చేసినప్పుడు ఇందులో లీగల్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వీటిని రద్దు చేసి కొత్త టెండర్లను పిలవాలంటే చాలా సమయం కూడా వృథా అవుతుంది. అంతేకాకుండా కరెంట్ ఎస్ఎస్ఆర్‌తో టెండర్లు పిలవాలన్నప్పుడు దాదాపు రూ.15వేల కోట్లు అదనపు భారం ప్రభుత్వంపైన పడుతుంది. అన్ని కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్నటువంటి టెండర్లతోనే ఎక్స్‌కలేషన్ ఇచ్చి వేగంగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ల్యాండ్ఎక్విజేషన్ విధానం గతంలో చాలా

లోపభూయిష్టంగా ఉన్నది. భూములు కోల్పోయినటువంటి రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు కాబినెట్‌లో చర్చించి, ఆలోచన చేసి ఒక సమగ్రమైన చర్చ చేసిన తర్వాత లాండ్ ప్రొక్యూర్ మెంట్ పాలసీ విధానం జి.ఓ.123ని తీసుకురావడం జరిగింది. దాని ఫలితాలు ఇప్పుడిప్పుడే స్పష్టంగా కనపడుతున్నాయి. మహబూబ్ నగర్, అదిలాబాద్ జిల్లాలలో వేగంగా ఈ లాండ్ ప్రొక్యూర్ మెంట్ పాలసీ జరుగుతుంది. భూములు కోల్పోయినటువంటి రైతులకు ఇది ఉపయోగకరంగా ఉన్నది. అదే విధంగా ప్రాజెక్టులను కూడా వేగవంతంగా పూర్తి చేయడానికి అవకాశం ఉన్నది. ఈ పెండింగ్ ప్రాజెక్టులకు ఇంకా ఎంత భూమి అవసరమని గౌరవ సభ్యులు అడిగారు. దాదాపు 41వేల ఎకరాల భూమి సేకరించవలసినటువంటి అవసరం ఉన్నది. ఈ 25 ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మనం రీఇంజనీరింగ్ చేస్తేనే అది పూర్తి కావడానికి సాధ్యమవుతుంది. ఎందుకంటే ఐ.పి. (ఇరిగేషన్ ప్రొటెన్షియల్)క్రియేటెడ్ కు, ఐ.పి. గివెన్‌కు ఇచ్చినప్పుడు ఈ రీఇంజనీరింగ్ లేదు. ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్-2 చూసినట్లయితే 2,92,000 ఎకరాలకు ఐ.పి. క్రియేటెడ్ ఉంటుంది. కానీ, చుక్క నీరు పారిన పరిస్థితి అక్కడ లేదు. రీఇంజనీరింగ్ తర్వాత మనము ఈ ప్రాజెక్టులకు దాదాపు 29లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేటువంటి అవకాశం ఉంటుంది. అదేవిధంగా గౌరవనీయులు కిషోర్ గారు మాట్లాడుతూ శాలిగౌరారంలో ఆసిఫ్‌నగర్ కాలువ గురించి వారు అడిగారు, దానికి రూ.11కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. త్వరలోనే ఆ కాలువ పనులు కూడా పూర్తి చేస్తాము. గతంలో బునాదిగాన్ కాలువలో దాదాపు 6,7 సంవత్సరాలు నుంచి పనులు జరగడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కాలువకు చాలా వేగంగా నిధులు కేటాయించారు. ఈ కాలువ పనులు కూడా ఇప్పుడు వేగంగా జరుగుతున్నాయి. జూన్ 2016 నాటికి బునాదిగాన్ కాలువను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాము. అలాగే సభ్యులు చింతల ప్రభాకర్‌గారు మాట్లాడుతూ ఎంత మోబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు? ఎంత రికవరి అయిందని అడిగారు. గత ప్రభుత్వం ఇపిసి టెండర్లను పెట్టి మోబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇపిసి విధానాన్ని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. మోబిలైజేషన్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వకూడదనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఇప్పటి వరకు ఇచ్చిన మోబిలైజేషన్ అడ్వాన్స్ రూ.2950 కోట్లుగా ఉన్నది. ఇందులో రూ.2674కోట్లు రికవర్ అయింది. ఇంకా రూ.658 కోట్లు రికవరీ కావలసి ఉంది. అదే విధంగా గౌరవ సభ్యులు పుట్టామధు గారు కాళేశ్వరంలో మంథని లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌కు గతంలో ఫారెస్ట్ క్లియరెన్స్ జరగక, భూసేకరణ జరగక చాలా ఆలస్యం జరిగినటువంటి మాట వాస్తవం. ఇప్పుడు జి.ఓ.123 లాండ్ ప్రొక్యూర్‌మెంట్ వచ్చింది కనుక దీని క్రింద వేగవంతంగా భూసేకరణను పూర్తి చేస్తాము. అటవి శాఖ అధికారులతో ప్రతి సోమవారం , ఇరిగేషన్, అటవి శాఖ సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకొన్నాము. ఇప్పటికే 3 సమావేశాలు జరిగాయి. ఈ ప్రక్రియను వేగవంతంగా జరిగే విధంగా పనులు మొదలు పెట్టడం జరిగింది. కాళేశ్వరంలో మంథని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో ఉన్నటువంటి అటవీ శాఖ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేస్తామని చెప్పి గౌరవ పుట్టా మధు గారికి తెలియజేస్తున్నాము. ఛీఫ్ విప్ గారు మాట్లాడుతూ, ఎల్లంపల్లిలో పాలకొత్తపేట వంటి కొన్ని గ్రామాలలో సమస్యలు ఉన్నాయని చెప్పారు. అందుకు ఈ రోజే ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులకు తగిన అదేశాలు ఇచ్చి ఆ సమస్యలను వేగవంతంగా తొలగిస్తాము. ఈ గ్రామాలే కాదు, మిగతా అన్ని జిల్లాలలోని సమస్యలను తొలగించడానికి ప్రభుత్వం దృష్టిపెట్టింది. వచ్చే సంవత్సరానికి వంద శాతం ఎల్లంపల్లిలో 20 టిఎంసిల నీళ్లు నిలపాలనీ గౌరవముఖ్యమంత్రిగారు అదేశాలు ఇచ్చారు. అందువల్ల రాబోయే కొద్ది రోజులలోనే ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించిన అన్ని అంశాలపైన ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేస్తుందని తెలియజేస్తున్నాను. సభ్యులు తాటి వెంకటేశ్వర్లు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ గురించి మాట్లాడారు. రాబోయే చర్చలో దాన్ని రీఇంజనీరింగ్‌తో ఏ రకంగా చేయబోతున్నాము అనేది చెప్తాము. తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాని గురించి రివ్యూ సమావేశాలు జరిగాయి. గతంలో జరిగిన నిర్లక్ష్యం వలన గోదావరి నది ప్రక్కనే ఉన్నా కూడా ఖమ్మం జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఇంకా కరువుతోనే ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ట్రైబల్ ఏరియాలు ఎక్కువగా ఉన్నాయి. నూటికి నూరు శాతం ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకి నీళ్లు వచ్చే విధంగా ప్రతి నియోజక వర్గానికి కనీసం లక్ష ఎకరాలకు నీళ్లు వచ్చే విధంగా, అందుకు రీఇంజనీరింగ్ ద్వారా ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ఈ సభలోనే చెబుతాము.

## కొత్త మార్కెటింగ్ గిడ్డంగులు

ప్రశ్న నెం.23(1310)

సర్వశ్రీ శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్).వి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం), హన్మంత్ షిండే (జుక్కల్), కల్వకుంట విద్యాసాగర్ రావు (కోరుట్ల) – గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడం కోసం స్టోరేజి సదుపాయాన్ని సమకూర్చేందుకు కొత్త

మార్కెటింగ్ గోదాములను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే , ఇప్పటివరకు నిర్మించిన, ఇంకా నిర్మించవలసియున్న గోదాముల జిల్లావారీ వివరాలేమిటి? సదరు గోదాముల మొత్తం సామర్థ్యం ఎంత?

ఇ) సదరు గోదాముల నిర్మాణం కోసం మంజూరు చేసిన నిధుల పరిమాణమెంత?

సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు (శ్రీ టి. హరీష్ రావు): అ ) అవునండీ

ఆ) వివరాలను పట్టిక రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) నాబార్డు నుండి 95 శాతం రుణాన్ని పొందుతూ రూ.1024,50 కోట్లను సమకూర్చడమయింది.

**AGRICULTURE & COOPERATION (MKT.I) DEPARTMENT**

**STATEMENT ANNEXED TO THE L.A.Q. No.1310 (STARRED)**

**STATEMENT SHOWING THE DETAILS OF SANCTIONED SCIENTIFIC GODOWNS DISTRICT WISE IN THE STATE**

| Sl No | Name of the District | Sanctioned Godowns Phase-I | | | Stage of work | Sanctioned Godowns Phase-II | | | Stage of work | TOTAL | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Nos | Capacity in MTS | Amount (Rs. In.Lakhs) | | Nos | Capacity In MTS | Amount (Rs. In.Lakhs) | | Nos | Capacity In MTS | Amount (Rs. In.Lakhs) |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 1 | Mahabubnagar | 15 | 107500 | 6450.00 | Grounded | 39 | 200000 | 12000.00 | Tender Stage | 54 | 307500 | 18450.00 |
| 2 | Medak | 6 | 62500 | 3750.00 | Grounded | 37 | 167500 | 10050.00 | Tender Stage | 43 | 230000 | 13800.00 |
| 3 | Ranga Reddy | 10 | 30000 | 1800.00 | Grounded | 9 | 52500 | 3150.00 | Tender Stage | 19 | 82500 | 4950.00 |
| 4 | Nalgonda | 19 | 95000 | 5700.00 | Grounded | 12 | 60000 | 3600.00 | Tender Stage | 31 | 155000 | 9300.00 |
| 5 | Khammam | 8 | 27500 | 1650.00 | Grounded | 17 | 90000 | 5400.00 | Tender Stage | 25 | 117500 | 7050.00 |
| 6 | Nizamabad | 14 | 75000 | 4500.00 | Grounded | 18 | 90000 | 5400.00 | Tender Stage | 32 | 165000 | 9900.00 |
| 7 | Warangal | 22 | 102500 | 6150.00 | Grounded | 23 | 115000 | 6900.00 | Tender Stage | 45 | 217500 | 13050.00 |
| 8 | Karimnagar | 20 | 95000 | 5700.00 | Grounded | 16 | 87500 | 5250.00 | Tender Stage | 36 | 182500 | 10950.00 |
| 9 | Adilabad | 14 | 90000 | 5400.00 | Grounded | 31 | 160000 | 9600.00 | Tender Stage | 45 | 250000 | 15000.00 |
| | Total:- | 128 | 685000 | 41100.00 | | 202 | 1022500 | 61350.00 | | 330 | 1707500 | 102450.00 |

**T.HARISH RAO,**
**MINISTER FOR IRRIGATION, MARKETING, MINES & GEOLOGY AND LEGISLATIVE AFFAIRS.**

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : అధ్యక్షా, గతంలో జై జవాన్, జై కిసాన్ అన్నారు. రైతు రాజ్యం , రైతే వెన్నముక అన్నారు. కానీ ఆ రైతు వెన్నముకను మొత్తం మధ్యలోకి విరచివేశారు. రైతుల గురించి ఆలోచన చేయడం కానీ, రైతుల కష్టాలు తీర్చడం కానీ, ఏ రకంగా ప్రయోజనం కలుగుతుంది అని ఆలోచన చేసిన సందర్భాలు లేవు. రైతు కష్టాలు నకిలీ విత్తనాల నుంచి మొదలయితే చివరకు కరెంటు కష్టాల వరకు ఉన్నాయి. ఎక్కడో ఒక చోట అయిన పండిన పంటను నిల్వ చేసుకోలేక సకల సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు పండించిన పంటను ఎక్కడ దాచుకోలేకవెంటనే అమ్ముకునే పరిస్థితి వస్తున్నది. ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో గోదాములు ఏర్పాటు చేయాలి. గిట్టుబాటు ధర వచ్చినప్పుడే రైతు అమ్ముకోవడానికి , నిలువ చేసుకోవడానికి చోటు లేకపోయినా ప్రభుత్వ గోదాములలో నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలి. ఈ విధంగా చేస్తే ప్రతి రైతు ఇంట్లో ఆనందాన్ని మనము చూడగల్గుతాము. వనవము రానున్న రోజులలో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయవలసినటువంటి అవకాశం ఉంది. ఉదాహరణకు టమాటా. టమాటా ధర ఒకసారి రూ.1 కిలో ఉంటుంది. మరొక్కసారి రూ.50లు ఉంటుంది. మన రాష్ట్రంలో కిలో టమాటా ధర రూ.1 ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాలలో రూ.50 ఉన్న సందర్భాలు మనము ఎన్నో చూశాము. వాటిని కోల్డ్ స్టోరేజీలలో నిల్వ చేసి అమ్ముకున్నట్లయితే రైతుకు గిట్టుబాటుధర వచ్చే అవకాశం ఉంది. రైతులు ఏ పంట ఎంత అవసరమో, ఏ జనాభాకు ఎంత పండించుకోవాలి అని మనం ముందే టార్గెట్ పెడితే రైతులకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుంది. వీటన్నింటి మీద దృష్టి పెట్టవలసినదిగా మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ హన్మంత్ షిండే : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రభుత్వం అయినప్పటికి గోదాములు నిల్వ విషయంలో తీసుకున్న నిర్ణయానికి నేను చాలా సంతోషిస్తున్నాను. మండల స్థాయిలలో చూసినట్లయితే ప్రతి మండలంలో గోదాములు ఉండే విధంగా మంజూరు చేయడమైనది. కానీ, కొన్ని గ్రామాలను కలిపి యూనిట్‌గా తీసుకొని గోదాములను నిర్మించడానికి భవిష్యత్తులో ఇంకా ఏమన్నా ప్రతిపాదనలు చేస్తున్నారా? రెండవది ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించడానికి తీసుకున్నటువంటి గోదాముల నిల్వ సామర్థ్యం ఎంత? వీటికి ఖర్చయ్యే నిధులు ఎంత? వంటి విషయాలను తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

11.00 ఉ. శ్రీ కె. విద్యాసాగర్‌రావు: మన ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని నిరూపించడానికి గిడ్డంగుల నిర్మాణం మొదటి దశ అమలవుతోంది. మా జిల్లాలో ఎన్ని గిడ్డంగులు ఇచ్చారు? నా నియోజక వర్గంలో నాలుగు మండలాలలో మూడు మండలాలకు గోడౌన్స్‌కు అవకాశం ఇచ్చారు. సిసిప్లాట్‌ఫార్మ్స్ నిర్మిస్తే అకాల వర్షాలతో ధాన్యం కొట్టుకుపోకుండా ఉంటుంది. సిసి ప్లాట్‌ఫార్మ్స్ ఉంటే సేఫ్‌గా ఉంటుంది. గ్రామాలలో మార్కెట్ పెట్టి రైతుల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నాము. గ్రామాలలో కొన్ని చోట్ల దగ్గర దగ్గరగా ఉన్నచోట వెయ్యి నుండి పదిహేను వందల టన్నుల సామర్థ్యం గల గోదాములు కడతారా అని అడుగుతున్నాను.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి): మొదటి విడతగా మూడు మండలాలలో రెండున్నర వేలు టన్నుల సామర్థ్యం గల గోడౌన్స్‌ను ఇచ్చారు. దానిని ఐదు వేలు టన్నులు సామర్థ్యం గల గోడౌన్స్ నిర్మాణం చేసే ఆలోచన ఉందా? మా దగ్గర గాంధారి మండలం చాలా పెద్ద మండలం . ఆ మండలంలో సుమారు 70 తాండాలుంటాయి. పెద్ద మండలాలలో ఐదు వేలుటన్నుల సామర్థ్యంగల గోడౌన్స్ ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఎరువుల కొరత రావడం జరుగుతుంది. గోడౌన్స్‌లో ధాన్యం నిలువ చేసే సామర్థ్యం లేకపోవడం వల్ల వారికి పండిన పంటకు ఎమ్ఎస్‌పి ధర రావడం లేదని ముఖ్యమంత్రిగారు గమనించడం జరిగింది. ఈ రాష్ట్రంలో భవిష్యత్తులో ఎరువుల కొరత, ఎమ్ఎస్‌పి ఆపరేషన్సులో ఇబ్బంది రాకూడదని, ప్రతి మారు మూల ప్రాంతంలో గోడౌన్ నిర్మాణం చేస్తే మూడు రకాలుగా ఉపయోగ పడుతుందని ముఖ్యమంత్రిగారు గమనించడం జరిగింది. ఎరువుల కొరత వల్ల ప్రతిసారీ గత ప్రభుత్వాల హయాంలో బారులు తీరిన జనం ఉండడం వల్ల పోలీస్ స్టేషన్సులో ఎరువులు పంచే కార్యక్రమం చేపట్టే వారు. ఎరువులు సకాలంలో దొరకక రైతులు ఇబ్బంది పడ్డ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు దాని గురించి రెవ్యూ చేయడం జరిగింది. 68 సంవత్సరాల కాలంలో మన రాష్ట్రంలో మొత్తం రాష్ట్రంలో 176 గోడౌన్స్, 4.10లక్షల మెట్రిక్ టన్స్ సామర్థ్యం కలిగిన గోడౌన్స్ ఉన్నాయి. ప్రభుత్వం దీనిని గమనించి ప్రతి మండలంలో గోడౌన్ ఉండాలనే ఉద్దేశ్యంతో 17.7 లక్షల మెట్రిక్ టన్స్ సామర్థ్యం గల గోడౌన్స్‌ను నిర్మించాలని నాబార్డు నుండి రుణం తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ప్రతి మండలంలో ఆయా మండలాలలో పండే ధాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని, గతంలో అక్కడున్న గోడౌన్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొత్త గోడౌన్స్‌ను మంజూరు చేయడం జరిగింది. వాటిని త్వరగా పూర్తి చేస్తే వచ్చే సంవత్సరం నుండి ఆ గోడౌన్స్ ఉపయోగంలోకి తేవాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యము. మేము వచ్చే సంవత్సరం ప్రతి మండల కేంద్రంలో ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఆ మండలానికి అవసరమయ్యే ఎరువులను నిల్వ చేసి ఉంచాలని, రైతులకు ఎరువులు దొరకక ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా అవసరమైన ఎరువులను ఆ గోడౌన్స్‌లో నిల్వ చేయాలని చూస్తున్నాము. తరువాత పంట వచ్చినప్పుడు ధాన్యం కొనుగోలు చేసి గోడౌన్సులో పెట్టుకుంటే ట్రాన్స్‌పోర్టేషన్ రేటు తగ్గుతుంది, ఆ పంటకు ఎమ్ఎస్‌పి రేటు బాగా వస్తుంది.

ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశ పెట్టింది. ఎప్పుడైనా ఏదైనా పంటకు ధర రాకపోతే తాను పండించిన పంటను నేరుగా గోడౌన్‌లో పెట్టుకుంటే, పంట కాస్ట్‌లో దాదాపు రూ.2 లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. ఆరు నెలల లోపు ఎప్పుడు రేటు వస్తే అప్పుడు ఆ ధాన్యాన్ని తిరిగి అమ్ముకొని, తీసుకున్న డబ్బులు మార్కెట్ కమిటీకి కట్టాలి. ఒక్క రూపాయి కూడా మిత్తీ కట్టక్కర లేదు. ఈ రైతు బంధు పథకాన్ని విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది. రైతు తన పాస్‌బుక్స్ గ్యారంటీలు, బాండ్ పేపర్స్ మీద సంతకాలు లేకుండా కేవలం తను పండించిన పంట గోదాములో పెట్టి , రూ.2లక్షల వరకు లోన్ తీసుకోవచ్చు. ఆ విధంగా కూడా గోడౌన్స్ ఉపయోగ పడతాయి.

మొదటి దశ క్రింద మంజూరు చేసిన గోడౌన్సును మార్చి నెలాఖరుకు, రెండవ దశ క్రింద మంజూరు చేసిన గోడౌన్సును ఏప్రిల్, మే నెలాఖరుకు పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలతో ముందుకు పోతుంది. దానికి మీ అందరి సహకారం కోరుతున్నాము. అన్ని చోట్ల దాదాపు 98 శాతం ఇప్పటికే స్థలాలు వచ్చాయి. టెండర్సు ప్రక్రియ పూర్తి అయింది. పని కూడా ప్రారంభం అయింది. 14 చోట్ల స్థలాలకు సంబంధించి ఒకటి రెండు ఇబ్బందులున్నాయి. వాటిని శాసనసభ్యులకు, జిల్లా మంత్రులకు పంపిస్తాము, వాటిని పరిష్కారం చేసినట్లయితే ఆ గోడౌన్స్‌కు సంబంధించి వెంటనే పనులు ప్రారంభిస్తాము. వీలు కాని చోట్ల ఆల్టర్‌నేట్‌గా ల్యాండ్ ఇచ్చినా ప్రారంభం చేస్తాము.

రవీందర్ రెడ్డిగారు గోడౌన్స్ కెపాసిటీ పెంచాలని అడిగారు. 1/70 యాక్ట్ వల్ల , అర్బన్ మండలాలలో కాని, స్థలం దొరకని చోట గోడౌన్స్‌ను మంజూరు చేయలేకపోయాము. స్థలం ఇచ్చిన చోట కాని ఇంకా అవసరం ఉన్న చోట్ల టైమ్ టు టైమ్ రెవ్యూ చేస్తూ అవసరమైన ప్రతీ చోట గోడౌన్స్‌ను శాంక్షన్ చేస్తాము. అన్ని మండలాలలో రైతు

బంధు పథకం వినియోగించుకోవడానికి గోడౌన్స్ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 68 సంవత్సరాలలో 4.10లక్షల మెట్రిక్ టన్స్ గోడౌన్స్ ఉంటే ఈ ఒక్క సంవత్సరమే 17 లక్షల మెట్రిక్ టన్స్ కడుతున్నాము. ఇంకా ఒకటి, రెండు లక్షల మెట్రిక్ టన్స్ సామర్థ్యం గల గోడౌన్స్‌ను కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

## 11.10 ఉ. అల్ప సంఖ్యాక వరాఇల విద్యార్థులకు ఉపకార వేతనాలు

Q.No. 24(1150)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayangutta), Mumtaz Ahmed Khan (yakuthpura), Mohd. Moazam Khan (Bahadurpura), Jaffar Hussain(Nampally),

Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abdullah Balala (Malakpet), Kausar Mohiuddin - Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that Government is implementing scholarships and fee reimbursement schemes for minority students?

b) Whether it is also a fact that the Government has prescribed less age limit for minority students for availing post-matric scholarships and fees reimbursement for intermediate, degree and post-graduate courses, compared to SC, ST and BC students?

c) if so, the details thereof? and

d) the district-wise details of the number of students applied for pre and post-matric scholarships and fees reimbursement, the number of applications received, the quantum of funds required, allocated, released and pending during the last five years?

DY. CHIEF MINISTER FOR REVENUE (SRI MOHD. MAHMOOD ALI) (Deputizing the Hon'ble Chief Minister):

a) Yes, Sir.

b) Yes Sir.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): Sir, Question (c): سوشل ویلفیر سے ایک میمو جاری ہوا تھا 10537, dated 02.02.2011 and 01.11.2011 of the Principal Secretary to Government, Social Welfare Department stating that Government has prescribed age limit of O.C. minorities compared to SC, ST and BC students including BC minorities. Maximum جو کہ جوانی تک age limit رکھی گئی ہے، Intermediate میں EBC and OC minorities کے لئے 20 سال، SCs, STs and BCs کے لئے 24 سال، Graduates میں EBC and OC minorities کے لئے 25 سال اور SCs, STs, BCs including minorities کے لئے 29 سال، PG and above, EBC and OC minoritiesw کے لئے 30 سال، اور SCs, STs and BCs including minorities کے لئے 34 سال ہے۔

శ్రీ వి. శ్రీనివాస గౌడ్ : అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో విధ్వంసమైనటువంటి రంగాల్లో ప్రముఖమైనటువంటిది విద్యుత్తు వ్యవస్థ. ప్రతి సంవత్సరం అసెంబ్లీ సమావేశాల ముందు నాయకులందరూ కంకులు పట్టుకుని, రకరకాల వేషాలు వేసుకుని అసెంబ్లీలో ప్రవేశిస్తుంటే జనమంతా విద్యుత్తు విషయమై సభలో ప్రస్తావించేందుకు మా నాయకులు ఎంతో కృషిచేస్తున్నారని భ్రమలు పడ్డారు. కానీ, ఆ ప్రభుత్వాలు మాత్రం విద్యుత్తు కొరత తీర్చడానికి కృషిచేయలేదు. కరెంట్ ఉత్పత్తికి గాలి (విండ్), సూర్యరశ్మి (సోలార్), నీళ్లు, బొగ్గు ప్రధానమైనవి. భగవంతుని దయవల్ల ప్రకృతి పరంగా ఈ నాలుగు మనకు బ్రహ్మాండంగా ఉన్నాయి. ఐదు జిల్లాల గుండా ప్రవహించే గోదావరి నదీ పరీవాహ ప్రాంతాల్లో విస్తారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. రెండు జీవ నదులు, విశాలమైన భూమి ఉంది. ఇవన్నీ విద్యుత్తు ఉత్పత్తికి అపారమైనటువంటి బాండాగారం. ఇవన్నీ మూల పెట్టుబడులు. ఇలాంటి పెట్టుబడులు లేని ప్రాంతాల్లో విద్యుత్తు ప్రాజెక్టులు ఉన్నాయి. విద్యుత్తు అవసరాలు లేకపోయినా, అవసరానికి మించి విద్యుత్తు ఉత్పత్తి ఉంది. 80శాతం మంది రైతులు మొత్తం విద్యుత్తు మీద ఆధార పడిన, బ్రతుకు తెరువు మొత్తం విద్యుత్తు మీద ఆధార పడిన ప్రదేశంలో మాత్రం విద్యుత్తు ఉత్పత్తి చేయలేదు. మన అవసరాలకు సంబంధించి విద్యుత్తు ప్రాజెక్టులు ఎక్కడా కట్టలేదు. ఆంధ్ర పాలకుల కపట బుద్ధి వల్ల మన నీళ్లు, బొగ్గు, వనరులు అన్నీ దోచుకుని పోయి ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టారు. కానీ, తెలంగాణ ప్రాంతానికి ప్రాజెక్టులు అవసరం, విద్యుత్తే ముఖ్యం, నీళ్లు కూడా మన వాళ్లే, ఈ రాష్ట్రంలో నీళ్లు కూడా భాగమే అని ఆనాటి ప్రభుత్వాలు ఆలోచించలేదు. అందు వల్లనే 60సంవత్సరాలుగా ఎంతో మంది రైతులు చనిపోతున్నారు. ఇప్పటికీ అదే జరుగుతోంది. వీటన్నింటికీ కారణం ఆనాటి పరిపాలకులు. ఇక్కడ బొగ్గు అధికంగా ఉంది. కానీ ప్రాజెక్టులేమో తక్కువగా ఉన్నాయి. బొగ్గు ఉన్న చోట విద్యుత్తు ఉత్పత్తి చేస్తే ఎలాంటి రవాణా చేయవలసిన అవసరం లేదు. నీళ్లు ఉన్న చోట ప్రాజెక్టులు కడితే వ్యయం చాలా తక్కువ అవుతుంది. కానీ, బొగ్గు లేని చోట్ల వందల కిలో మీటర్లు బొగ్గు సరఫరా చేసి ప్రాజెక్టులు కడుతున్నారు. నీరు లేని చోట కూడా ప్రాజెక్టులు కడతారు. యూనిట్‌కి ఒక రూపాయి ఖర్చు అయ్యే ప్రాంతంలో విద్యుదుత్పత్తి చేయరు. యూనిట్‌కు 4,5,6 రూపాయలైన సరే ఆంధ్ర ప్రాంతంలో విద్యుదుత్పత్తి చేస్తారు.

12.50 మ. అధ్యక్షా, దూరదృష్టితోనే తెలంగాణ వారు మా మీద ఆధారపడాలని, వారి బతుకులన్నీ మా చేతుల్లో ఉండాలనే ఉద్దేశంతో, ఆర్థికంగ నష్టపోవాలనే ఉద్దేశంతో, బీదరికంతో ఉండాలనే ఉద్దేశంతో, కపట బుద్ధితో ఈ రోజు వాళ్లు అక్కడ ప్రాజెక్టులు కట్టుకున్నారు. వారి దృష్టి మొత్తం కూడా ప్రైవేటు కంపెనీలపైనే ఉంది. ప్రైవేటు కంపెనీలన్నీ అప్పుడు పార్టీల్లో ఉన్న నాయకులవే. వాళ్ల ఒత్తిళ్లకు తలవొగ్గి, వారికి లాభాలు వచ్చేట్లు రకరకాల పేర్లపై ప్రభుత్వ రాయితీలు పొంది, భూమిని తీసుకుని అనేక రకాలుగా ప్రయోజనం పొందేటట్లు ప్రైవేటు ప్రాజెక్టులపై మొగ్గు చూపారు. సొంతగా ప్రాజెక్టులు పెట్టాలని కానీ, ఆంధ్ర ప్రదేశ్ మొత్తాన్ని సమానంగా చూడాలని కానీ, బొగ్గు ఉన్న చోట విద్యుత్ ప్రాజెక్టుని పెట్టాలనే ఆలోచన చేయనందుకే మనం విద్యుత్ గురించి అనేక రకాలుగా ఖర్చు చేయవల్సిన అవసరాన్ని మనం చూశాము. ఆవిధంగా ఇష్టారాజ్యంగా వ్యవహించినందుకే తెలంగాణలోని విద్యుత్ వ్యవస్థ సరిగా లేకుండా పోయింది. వారి వేశాలు వారికే తెలుసు. కాబట్టి, రాష్ట్ర విభజన చేస్తే తెలంగాణలో కరెంటు కష్టాలు వస్తాయని, మీరు బతుకలేరని, వ్యవసాయం చేసుకోలేరని, ఎన్ని సంవత్సరాలైనా మీరు బాగుపడలేరని, ఆనాటి చివరి ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సన్నాయి పలుకులు పలికారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేస్తూ కరెంటు మొత్తం మా వద్దనే ఉంది. మీకు ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం లేదు. మీకు ఆ తెలివితేటలు లేవు. వనరులు లేవని మోసపూరితమైన వ్యాఖ్యలు చేసిన సందర్భం మాకందరికీ గుర్తు ఉంది. దూరదృష్టితో

ఆంధ్ర పాలకులు ఈ రకంగా వ్యూహించారనీ, ఈ సమైక్య పాలకుల విద్రోహాన్ని కూడా మేము అధ్యయనం చేశాము. కరెంటు కష్టాలు ఉంటాయని, కష్టాలు వచ్చినా తొందరలోనే పోతాయనీ, ఆనాటి ఉద్యమ సమయంలోనే మేము చెప్పాము.

అన్ని వనరులు ఉన్న మన ప్రాంతంలో కరెంటుని ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం కల ఇంజనీర్లు, అధికారులు, అనుభవజ్ఞులున్నారు. వాళ్లందరి తెలివితేటలతో గట్టెక్కుతామని, మా నాయకుడే ముఖ్య మంత్రి అవుతాడని, మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకుని వీటన్నిటినీ అధిగమిస్తామని ఆనాటి ఉద్యమ సమయంలో చెప్పాము. యావత్ భారతదేశం ఒకవైపు ఏమవుతుందని చూస్తున్న సందర్భంలో దాన్ని అధిగమించి మన అధికారులు చరిత్రను మొత్తం తిరగా వ్రాసి నిరూపించిన సత్తాని మనం ఈ రోజు చూశాము. అలాంటి నైపుణ్యం కల అధికారులు ఇక్కడ ఉన్నారు. ఆరు దశాబ్దాల పోరాటం ఫలించి, తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారం అయిన సందర్భమే తప్పా, ఇంకా మనం ఇబ్బందులు పాలవుతున్నాము. ఆంధ్ర పాలకుల కుట్రలు, కుతంత్రాలు మనం అడుగులు ముందుకు వేయనియ్యకుండా అనేక రకాల మోసాలతో కరెంటు మనకు రానివ్వకుండా మన్ని ఎన్ని కష్టాలు పెడుతున్నారో మనం చూస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రంలోని సమస్యల తక్షణ పరిష్కారానికి ఏ చర్యలు తీసుకోవాలన్నా దానిపై కనీస దృష్టిపెట్టని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ వాసుల కరెంటు కష్టాలను మరింత ఎక్కువ చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక కేంద్రం తరఫున 4వేల మెగావాట్ల ఉత్పాదక సామర్థ్యం కల విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పెట్టినా, అది దీర్ఘకాలిక ప్రణాళికే తప్పా, తెలంగాణలో ఉన్న కరెంటు సమస్యకు తక్షణ పరిష్కారం కాదు.

ఆనాడు యూ.పి.ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రస్తుతం ఉన్న కేంద్ర విద్యుత్ సంస్థల నుంచి 5వేల మెగావాట్ల విద్యుత్‌ను కనీసం మూడు సంవత్సరాలపాటు సరఫరా చేయాలనే నిబంధనను విభజన చట్టంలో పెట్టి ఉండాలి. కేంద్రం నుంచి అదనంగా వెయ్యి మెగా వాట్లు, కనీసం 500మెగా వాట్లు తెలంగాణకి ఇవ్వడం పెద్ద కష్టమేమి కాదు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్పత్తయ్యే విద్యుత్‌లో 53.89 శాతం తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. ప్రతిదీ 42 శాతం, 58 శాతంలో విభజన జరిగింది. కానీ , నీళ్లు, బొగ్గు, కరెంటు ఈ మూడు గతంలో ఉన్న ఒప్పందాల ప్రకారం జరగాలని విభజన చట్టంలో పొందుపరిచారు. బొగ్గు మనకు లేకుండా రాయలసీమకు పోతోంది. అయినా విభజన చట్టాన్ని గౌరవించి, దాన్ని మనం అడ్డుకోలేదు. మనకు దాదాపు 69శాతం నీరు రావాలి. కానీ, ఆంధ్ర ప్రదేశ్ ట్రిబ్యునల్ తప్పుగా వాదించినందుకు మనం చాలా నష్టపోయాము. మనకు 34.5శాతమే నీటి కేటాయింపు జరిగింది. పవర్ 53.89 శాతం దాదాపుగా 54శాతం రావాలి. కానీ, మనకెక్కడిచ్చారు. మనకు రావాల్సినవాటా రాలేదు. కరెంటు లేకుండా కష్టాలొస్తే ఆంధ్ర ప్రదేశ్‌లోనే బాగుండే, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమే బాగుండే, తెలంగాణ వచ్చి ఈ విధంగా జరిగిందని అనిపించుకోవాలనే దురుద్దేశంతో, రావల్సిన కరెంటును కూడా రాకుండా అడ్డుకున్నారు. కొంత మంది నాయకులు వాళ్ల దయాదాక్షిణ్యాలతో ఇచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. అన్నింటిని 42 శాతం, 58శాతం ప్రకారం విభజిస్తే కరెంటు 53.89శాతమే ఇచ్చి విద్యుత్‌ని గొప్పగా ఇచ్చామని చెబుతున్నారు. విభజన చట్టానికి ముందు ఉన్న మూడు ఒప్పందాల్లోని భాగంగానే 53.89శాతం విద్యుత్ ఇచ్చారు. కానీ, దయదాక్షిణ్యాలతో ఇవ్వలేదు. నీళ్లు, బొగ్గు, కరెంటు తీసుకుపోవాలనే దురుద్దేశంతో ఇచ్చారు. ఇచ్చిన వాటిని కూడా అమలు చేయలేనంటువంటి పరిస్థితి మనం గమనించాము.

కృష్ణపట్నం నుంచి విద్యుత్ ఇవ్వకుండా చంద్రబాబు ఎంత తొండి చేసాడో మనం చూశాము. శ్రీశైలంలో కరెంటు ఉత్పత్తి చేయాలన్నప్పుడు కూడా దీనిలో కరెంటు ఎలా ఉత్పత్తి చేస్తారని మాట్లాడారు. ఇతర రాష్ట్రాల వారికి కూడా మనకు కరెంటు ఇవ్వవద్దని చెప్పిన సందర్భం మనం పేపర్లో చూశాము. ప్రక్క రాష్ట్రం కానీ, ఏ రాష్ట్రం కానీ విడిపోయినా తరువాత అన్నదమ్ములు తమ్ముడు బాగుపడాలే, అన్న బాగుపడాలె అని కోరుకుంటారు. విడిపోయిన తరువాత ప్రేమలు, అభిమానాలు పెరుగుతాయి. కాని ఇక్కడ కుటిల నాయకుల వల్ల విడిపోయిన తరువాత కూడా ఇంకా కక్ష్య కట్టి కరెంటు ఇవ్వని పరిస్థితి. వాస్తవానికి ఏదిజరిగినా అది మంచికే జరుగుతుంది. కృష్ణపట్నంలో విద్యుత్ ఉత్పత్తి వ్యయం ఎక్కువయిపోయి ఈ రోజు యూనిట్‌కి దాదాపు 5 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. నిజంగా ఒప్పందం ప్రకారం మనం అక్కడి నుంచి 25 సంవత్సరాలపాటు కరెంటు తీసుకోవాలి. ఆవిధంగా తీసుకున్నట్లైతే ఆర్థికంగా ఇబ్బంది పడేవాళ్లం. ఆయన అడ్డుకున్నప్పటికీ కూడా మనకు మంచే జరిగింది. అందరి కంటే తక్కువ ధరకు మార్కెట్‌లో ఈ రోజు కరెంటు దొరుకుతూ ఉంది. ప్రతి మనిషి జీవితం విద్యుచ్ఛక్తితో ముడిపడి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు గడవాలన్నా బోర్లు, వ్యవసాయం అంతా బోర్లపైనే, మనకు బోర్ల ద్వారా వ్యవసాయం, నీళ్లు, నదులు, ఇక్కడ నుంచే పోవాలి. కానీ ప్రాజెక్టులు

కేంద్రమంత్రిగా ఉన్న జైపాల్ రెడ్డిగారు కనీసం గ్యాస్ ఇప్పించలేకపోయారు. తెలంగాణ అభివృద్ధి అవుతుందంటే ప్రపంచ దేశాలన్నీ మన వైపు చూస్తుంటే వీళ్లు మన కాళ్ల క్రింద అడ్డం పెట్టి ఎలా పంచాయితీ పెట్టాలి, అభివృద్ధి కాకుండా చూడాలని వాళ్లు చూస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 23.96 శాతం విద్యుత్ నష్టపోతున్నట్టు మా అధికారులు గుర్తించారు. వచ్చే రోజులలో ఈ నష్టాన్ని 3.6 శాతం తగ్గించడానికి సర్వశక్తులా అందరూ ప్రయత్నం చేస్తున్నారు. విద్యుత్ కోత తీర్చడానికి, లో ఓల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొంటున్నారు. జపాన్‌కు చెందిన జపాన్ ఇంటర్నేషనల్ కోపరేటివ్ ఏజన్సీ మన రాష్ట్రానికి రూ.1.976 కోట్లు ఇవ్వడానికి ఆ దేశం సిద్ధంగా ఉంది. ఈ రోజు ఎలక్ట్రిసిటీలో రిక్రూట్‌మెంట్ కూడా చేపట్టింది. అదే ప్రయివేటు సంస్థలకు ఇచ్చి ఉంటే వాళ్ల ఇష్టం వచ్చిన వారిని తీసుకునే వారు. రిక్రూట్‌మెంట్‌ను టిపిఎస్‌సికి ఇవ్వడం జరిగింది. తెలంగాణ బోర్డులో తెలంగాణ వారే పని చేయాలని, అక్కడున్న సిఎమ్‌డి, ఛైర్మన్‌గారు పూర్తి స్థాయిలో తెలంగాణ వాళ్లంటే ఖచ్చితంగా బాగా పని చేస్తారని, మంచి ఐడియాలు ఇస్తారని , మొట్టమొదట కార్పోరేషన్‌లో 610 జిఓ ప్రకారం తెలంగాణ వాళ్లే పని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా పవర్ డిపార్ట్‌మెంట్‌లోనే చేశారు. కొత్తగా ప్లాంట్లు వస్తే మనం అనుకున్న స్థాయి కంటే సుమారు 60 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. మా ముఖ్యమంత్రిగారు ఎవరు ఏమన్నా, ఈ రాష్ట్రాన్ని ఆదుకోవాలని పెట్టుబడులు రావాలంటే, ఫ్యాక్టరీలు రావాలంటే, అనేక సంస్థలు రావాలంటే తెలంగాణాలో కరెంటు బాగా ఉండాలి. కరెంటు బాగా ఉంటే మన జీవితాలు బాగుపడతాయని, మన ప్రభుత్వం కరెంటు ఉత్పత్తి చేసి, ఇతర రాష్ట్రాలకు ఇచ్చే విధంగా ముందుకు పోవాలని మా ప్రభుత్వం చూస్తుంది. గతంలో కరంటు వచ్చిందంటే రైతు చేనుకు వెళ్లే వాడు, తరువాత అక్కడ కరంటు పోయేది, మరల ఇంటికి వచ్చి అన్నం తిందామనుకుంటే కరంటు వచ్చేది అలా వారి జీవితం అంతా ఇంటికి, చేనుకు తిరగడంలోనే సరిపోయేది. తెలంగాణ వస్తే కరంటు పరిస్థితి ఘోరంగా ఉంటుందని అన్నారు. కరంటును ఎక్కడ నుండి తెచ్చారని అంటున్నారు. కరంటు ఎక్కడ నుండి అయినా తెస్తాము. మా ప్రజలకు కరంటు ఇస్తాము. భవిష్యత్తులో తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రధానమైన వనరు కరెంటు ఆ కరెంటుకు సంబంధించి మా అధికారులు, ముఖ్యమంత్రిగారు కలిసి పని చేస్తున్నారు. ఏ ప్లాంటులో ఎంత కరెంటు ఉత్పత్తి అయింది, ఎందుకు తేడాలు వస్తున్నాయని సమీక్షలు చేసిన ముఖ్యమంత్రులు గతంలో ఎక్కడా లేరు. గతంలో యూనిట్‌కు ఎంత వస్తున్నాయి, మనకు ఎంత వస్తున్నాయి? కాంట్రాక్టర్లు ఎంత ఇవ్వాలనే తప్ప కరంటు ఉత్పత్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. గతంలో ప్రభుత్వాలకు కరంటు ఉత్పత్తి చేయాలనే ఆలోచన లేదు. నిజంగా వారికి ఉత్పత్తి చేయాలనే ఆలోచన ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదు. ఈ రోజు మన పరిస్థితి ఇంత అగుమయ్యేది కాదు. ఖచ్చితంగా తెలంగాణ ప్రజానీకానికి రానున్న రోజులలో సస్యశ్యామలంగా ఆంధ్రలో ఎలా అయితే కాలువల వ్యవసాయం ఉందో ఇక్కడ కూడా మూడు పంటలు పండించి గొప్పగా మనందరం హాయిగా ఉండేలా మన ముఖ్యమంత్రి చేస్తాడు. మాకు విశ్వాసం ఉంది. ఏ ఒక్క కుటుంబం ఆత్మహత్య చేసుకోకుండా, ఆత్మబలిదానం చేసుకోకుండా ఓపిక పట్టండి. ఈ మూడు సంవత్సరాలు చూడండి. మూడు సంవత్సరాల తరువాత ఏ ఒక్క రైతుకు ఇబ్బంది వచ్చినా నాది బాధ్యత. 2018-19 తరువాత పూర్తి స్థాయిలో మా ముఖ్యమంత్రిగారి మీద బాధ్యత పెట్టండి. అప్పటి వరకు మీరు ఓపికపట్టి, ధైర్యంగా ఉండి, ప్రభుత్వానికి చేయూతనివ్వవలసిందిగా కోరుతున్నాను. కరెంటు ఉత్పత్తికి కృషి చేస్తున్న మా అధికారులందరికీ నమస్కారాలు తెలుపుతూ, ముఖ్యమంత్రిగారికి నిండు మనస్సుతో నమస్కారం చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం): అధ్యక్షా, విద్యుచ్ఛక్తి అనేది చాలా కీలకమైన అంశం . వ్యవసాయానికి, గృహ అవసరాలకు, పరిశ్రమలకు, మనిషి జీవన ప్రమాణాలు పెరగాలన్నా మనకు సరిపోయే విద్యుత్ ఉండాలి. ఏ దేశమైనా, ఏ రాష్ట్రంలో అయినా కరంటు ఉత్పత్తిని, సర్‌ప్లస్‌ను బట్టిదాని అభివృద్ధి కొలమానం వేయవలసిన పరిస్థితి ఉంది. ఇవన్నీ సీమాంధ్ర ప్రజలకు కూడా తెలుసు. కాని 60 సంవత్సరాల లోపల మన దగ్గర బొగ్గు, నీళ్లు, గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నా, పవర్ ప్లాంట్లు పెట్టడానికి అవకాశం ఉన్నా ఆంధ్ర ప్రాంతంలో ప్లాంట్లు పెట్టారు కాని తెలంగాణ ప్రాంతంలో పెట్టలేదు. సాగునీరుకు బోర్‌వెల్స్ మీద ఆధారపడే ప్రాంతం తెలంగాణ. కరంటుపై ఆధారపడ్డ తెలంగాణలో 60 శాతం కంపెనీల పవర్ కన్‌జంప్షన్ ఉన్నా, ప్రాజెక్టులు మాత్రం 60 శాతం ఆంధ్రలో, తెలంగాణలో 40 శాతం ప్రాజెక్టులు పెట్టారు. ఎప్పటికప్పుడు ఆంధ్ర ప్రాంతం మీద ఆధారపడేలా చేశారు. అటువంటి దరిద్రమైన పరిస్థితిలోకి తెలంగాణను నెట్టడం జరిగింది. ఆ విధంగా ఆంధ్ర వాళ్లు కుట్రలు పన్నుతూ తెలంగాణను ఎప్పటికప్పుడు తయారు చేస్తూ వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోరినప్పుడు, "మీరంతా (తెలంగాణా అంతా) అంధకారంలోకి వెళతారని" కిరణ్ కుమార్ రెడ్డిగారు ఎప్పుడూ చెబుతూ వచ్చేవారు.

1.20 ప. ఒకవేళ తెలంగాణ సెపరేట్ అయితే, మీరు చీకటి బ్రతుకులు బ్రతకవలసి వస్తుంది, మీరు అంధకారంలోకి పోతారు, ప్రత్యేక తెలంగాణ వస్తే నష్టం ఉందని కిరణ్‌కుమార్ రెడ్డి గారు అన్నారు. ఊళ్లల్లో, ఎప్పుడూ రాత్రి సమయంలోనే కరెంట్ వచ్చేది. ప్రజలు చెట్ల క్రింద జీవించే పరిస్థితి వుండేది. మూడు, నాలుగు స్పెల్స్‌లో కేవలం నాలుగు గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల, లో ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడం, మోటార్లు కాలిపోవడం వంటివి జరిగేవి. తద్వారా పంటనష్టం ఏర్పడేది. ఈ రకమైన దుర్భరమైన పరిస్థితి ఉండేది. ఇండస్ట్రీస్‌కైతే ఇండస్ట్రీస్ హాలిడ్ డిక్లేర్ చేసేవారు. వారానికి రెండు రోజులు ఇండస్ట్రీస్ నడిచేవి కావు. తెలంగాణ నుండి పరిశ్రమలు తరలిపోయేవి. ఇండస్ట్రీస్‌లో పనిచేసే కార్మికులు నష్టపోయేవారు. తెలంగాణ అతిఘోరమైన పరిస్థితిలో ఉండేది. అప్పుడు కూడా పవర్ కొనే వారు. ఆంధ్రాప్రాంతంలో 24 గంటలూ కరెంట్ ఇచ్చేవారు. ఇక్కడ మాత్రం కేవలం రాత్రి సమయంలోనే కరెంట్ ఇచ్చేవారు. రాత్రి పూట కరెంట్ ఇచ్చినప్పటికీ ఎన్నోసార్లు కరెంట్ పోయేది. లో ఓల్టేజ్ సమస్యలు ఉండేవి. కేసీఆర్ గారి నాయకత్వంలో, పుష్కరకాలం పోరాటం చేసి మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. వాళ్ల అక్కసు ఇప్పటికీ తగ్గలేదు. రాష్ట్ర విభజన నేపథ్యంలో, కనీసం 56 శాతం కరెంట్‌ను తెలంగాణకు ఇవ్వాలన్నారు. చంద్రబాబు నాయుడు మనకు కరెంట్ ఇవ్వకుండా, వాళ్ల తమ్ముళ్లకు బస్సులిచ్చి కరెంట్‌పై పోరాటం చెయ్యండని, రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడానికి ప్రయత్నించారు. విభజన జరిగిన తరువాత ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రాప్రాంతంలో కలుపుకున్నారు. సీలేరు ప్రాజెక్టు ద్వారా 480 మె.వా హైడల్ పవర్‌ను కాజెయ్యడానికి ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. సంవత్సరాంతం హైడల్ పవర్ వచ్చే అవకాశం ఉన్నందున ఆ ప్రాజెక్టును వారు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ రకంగా ఎప్పటికప్పుడు ఇబ్బందులు కల్పించినప్పటికీ, పెద్దలు కేసీఆర్ గారు నాయకత్వంలో, ఆరు మాసాలలో కరెంట్ కష్టాల నుండి బయటకు వచ్చాము. కొత్త వ్యవస్థ రాకపోయినప్పటికి, 15 సంవత్సరాల నుండి సాధించలేనిది, కేసీఆర్ గారు సాధించారంటే అందుకు కారణం ఇంటర్నల్ ఎఫీషియెన్సీని పెంచడమేనని చెబుతున్నాను. 74 శాతం నడిచే పిఎల్‌ఎఫ్ ప్లాంట్స్‌ను, 80 శాతం వరకూ నడుపుతూ, 1300 మిలియన్ యూనిట్ల పవర్‌ను ఎక్కువ జనరేట్ చేయడం జరిగింది. అదే విధంగా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను తగ్గించి, దాదాపు 700 మిలియన్ యూనిట్ల కరెంట్‌ను మిగిల్చడం జరిగింది. గ్రామాలలో 24 గంటలు, సింగిల్ ఫేజ్ కరెంట్ ఇస్తూ వచ్చాము. ఆరు గంటల కరెంట్‌ను వ్యవసాయానికి 2 స్పెల్స్‌లో, పగలు మూడు గంటలు, రాత్రి మూడు గంటలు ఇవ్వడం జరిగింది. ఇండస్ట్రీకి 15 సంవత్సరాల తరువాత మొదటిసారిగా పవర్‌కట్స్ లేకుండా చేయడం జరిగింది. అది ముఖ్యమంత్రి గారికున్న కమిట్‌మెంట్ వల్ల జరిగింది. ఈ ప్రాంతంపై వారికున్న శ్రద్ధ, ప్రజల పట్ల ఉన్న డెడికేషన్, వారి లీడర్‌షిప్ క్వాలిటీ వల్ల ఆ విధంగా జరిగింది. అన్నం ఉడికిందా లేదా అని చూడడానికి రెండు మెతుకులు పట్టుకొని చూస్తాము తప్ప అన్నమంతా పట్టుకొని చూడము. అడ్మినిస్ట్రేషన్ ఎట్లా నడుస్తుంది, తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందో చెప్పుకోడానికి power situationని ఎగ్జాంపుల్‌గా చెప్పుకోవచ్చు. ఆ విధంగా తెలంగాణ అన్ని అంశాలపై ముందుకు వెళ్తుంది. మార్చి నాటికి సింగరేణి కాలరీస్ ద్వారా 1200 మె.వా, భూపాల్‌పల్లి పవర్ ప్లాంట్ ద్వారా 600 మె.వా పవర్ వస్తుంది. అందువల్ల రైతులు ధైర్యంగా ఉండాలని, 9 గంటలు కచ్చితంగా ఉదయం పూట కరెంట్ ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. జూరాల ప్రాజెక్ట్ ద్వారా హైడల్ పవర్ వచ్చే అవకాశం ఉంది. ఈ రకంగా రెండు వేల మెగావాట్ల పవర్‌ను మార్చి నెలకు తెచ్చుకునే అవకాశం ఉంది. తెలంగాణలో పవర్ సర్‌ప్లస్‌లో ఉండాలి. అభివృద్ధి చెందిన దేశాలను చూస్తే, వాళ్ల దగ్గర పవర్ జనరేషన్ ఎక్కువగా ఉంటుంది, డిమాండ్ కంటే ఎక్కువ జనరేషన్ ఉంటుంది. డిమాండ్‌ను బట్టి వాళ్లు ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ టైమ్ నుండి ఈ టైమ్ వరకూ, ఈ రోజు నుండి ఈ రోజు వరకూ ఇన్ని మిలియన్ యూనిట్ల పవర్‌ను ప్రొడ్యూస్ చేయమని ఆర్డర్ ఇస్తారు. అప్పుడు థర్మల్ పవర్ స్టార్ట్ అవుతుంది. మన దగ్గర డిమాండ్ కంటే సప్లై తక్కువ ఉంటుంది కనుక మనం డిమాండ్‌ను తగ్గించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. అటువంటి పరిస్థితులను అధిగమించి, మనం కూడా అభివృద్ధి చెందిన దేశాల లాగ ముందుకు వెళ్లాలంటే మనం పవర్ జనరేషన్‌ను పెంచుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా అహర్నిశలు పనిచేసి తక్కువ సమయంలో, కొత్తగూడెంలో 1X 800 మె.వా జెన్కో ప్లాంట్, మణుగూరులో 270 మె.వా పవర్ ప్లాంట్లు 4, భద్రాద్రిలో 5X804 మె.వా పవర్ ప్లాంట్లు అదే విధంగా యాదాద్రి పవర్ ప్లాంట్స్ వల్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. జైపూర్‌లో సింగరేణి ద్వారా 600 మె.వా, విభజన సమయంలో ఒప్పుకున్న మేరకు నాలుగు వేల మెగావాట్ల పవర్ మనకు వస్తుంది. సోలార్ పవర్‌కి సంబంధించి మహబూబ్‌నగర్‌లో 1000 మె.వా, అదిలాబాద్‌లో 1200 మె.వా, రంగారెడ్డిలో 400 మె.వా, మొత్తం 2400 మె.వా సోలార్ పవర్ ఉత్పత్తి కోసం ప్రయత్నం చేస్తున్నాయి. రూ.21,500 కోట్లు

ఇన్వెస్ట్‌మెంట్‌తో ఆ పవర్‌ను సాధించుకోవడం జరుగుతుంది. ఎలక్ట్రికల్ కార్పొరేషన్ నుండి రూ.24,000 కోట్లు లోన్ శాంక్షన్ అయ్యింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.15000 కోట్లు, జెన్కో రూ. 3000 కోట్లు అన్నీ కలిపితే దాదాపు రూ. 42,000 కోట్ల ఇన్వెస్ట్ చేయబోతున్నాము. మనకు ఆల్‌రెడీ టైఅప్ అయ్యింది. 10,480 మె.వా థర్మల్ పవర్, 2400 మె.వా సోలార్ పవర్‌కు సంబంధించి నాలుగు సంవత్సరాలలో రూ.91,000 కోట్ల ఇన్వెస్ట్ చేస్తున్నాము. ఆ విధంగా మనకు పవర్‌ప్రాజెక్ట్స్ వస్తున్నాయి. ఆశించిన సమయంలో అవి పూర్తవుతాయని, పవర్ విషయంలో మనం సర్ ప్లస్‌లోకి వెళ్లే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఆర్డర్స్‌ను బిహెచ్‌ఈఎల్ కంపెనీకి ఇవ్వడం జరిగింది. భద్రాద్రి పవర్‌ప్లాంట్‌కు సంబంధించి 1080 మె.వా పవర్‌ను ఉత్పత్తి చేయడానికి వారు రూ. 5308 కోట్లు కోట్ చేశారు. దానిని నోగోషియేట్ చేసి, పెద్దలు కేసీఆర్ గారు రూ. 5044 కోట్లకు ఆ ప్రాజెక్టును వాళ్లకు ఇవ్వడం జరిగింది. దాదాపు రూ. 490 కోట్లు ఒక్క యూనిట్‌లోనే మనకు సేవింగ్ వచ్చింది. అంటే 4.74 కోట్లకు ఒక మె.వా కరెంట్ ఉత్పత్తి జరుగుతుంది. యావరేజ్ కంటే కూడా చాలా తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో మన పవర్ జనరేషన్ చేస్తున్నాము. 5X400 మె.వా పవర్ ఆర్డర్ వారికి దక్కింది. దేశంలోనే రికార్డ్ ఇది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 12 శాతం నుండి 11.5 శాతం వడ్డీని తగ్గించడం వల్ల జెన్కోకు రూ. 600 కోట్లు లాభం వచ్చింది. అన్ని రంగాలకు సంబంధించి కరెంట్‌పైన కంట్రోల్ తీసుకొచ్చారు. 8 రూపాయల చొప్పున ఒక యూనిట్ కరెంట్ కొని మన రాష్ట్రంలో కరెంట్ ఇస్తున్నాము. తెలంగాణ ఇంజనీర్లు కష్టపడి పనిచేస్తున్నారు. 2018 నాటికి 27 మె.వా పవర్‌ను తెలంగాణలో ప్రొడ్యూస్ చెయ్యడానికి కేసీఆర్ గారు ప్రయత్నం చేస్తున్నారు. పవర్‌కి సంబంధించి ఎటువంటి ఇబ్బందులుండవు. అందుకని నేను రైతులను ఒకటే కోరుకుంటున్నాను. పవర్ సర్‌ప్లస్‌ను సాధిస్తాము. ఎటువంటి పరిస్థితులలో మీరు తొందరపడకండి, అగాయిత్యాలకు పాల్పడవద్దు. కేసీఆర్ గారి నాయకత్వంలో మీ కష్టాలన్నీ తీరుతాయని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

1.30 మ. శ్రీ వేముల వీరేశం : అధ్యక్షా, ఈరోజు విద్యుత్ సమస్య మీద చర్చించుకునే ముందు మొట్టమొదట 2000 సంవత్సరం గురించి ప్రస్తావించే అవకాశమివ్వాలి. 2000 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రరైతాంగం మొత్తం తీవ్రమైన విద్యుత్ సమస్యతో వీధిన పడుతున్న పరిస్థితులలో రైతాంగానికి కనీసం వ్యవసాయ రంగానికిచ్చే విద్యుత్‌నైనా సక్రమంగా ఇవ్వాలని పెద్దఎత్తున ఆందోళన చేస్తున్న పరిస్థితులలో ఒక్క కరీంనగర్ జిల్లాలోనే లక్షమంది రైతుల మీద కేసులు పెట్టిన సందర్భంలో అప్పుడు ఉప సభాపతిగా ఉన్న గౌరవ ముఖ్యమంత్రి గారు అప్పటి ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా నేను ప్రస్తావించదల్చుకున్నాను. ఆరోజే బషీర్‌బాగ్‌లో అతి కర్కశంగా రైతులను గుర్రాలతో తొక్కించి తుపాకీలు పేల్చి హత్య చేస్తున్నటువంటి పరిస్థితులలో మన ముఖ్యమంత్రి గారి కళ్లలో నీళ్లు తిరిగి అప్పుడే చంద్రబాబునాయుడు గారి విధానాన్ని తప్పుపడుతూ వారి ద్వారా వచ్చిన ఉప సభాపతి పదవిని గానీ ఎమ్మెల్యే పదవిని గానీ నేను వదిలేస్తున్నాను. నేను నా రైతాంగం పక్షాన, తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తానని తన పదవులను వదిలేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అప్పుడు ఆంధ్ర పాలకులు అనుసరించిన విధానానికి నిరసనగా తెలంగాణ ప్రజల ఆకాంక్షమేరకు తెలంగాణ ప్రజలను ।కటి నుంచి వెలుగులు నింపడం కోసం బయటికొచ్చి ఈరోజు తెలంగాణ రైతాంగానికి కనీసం ఆరు గంటల నిరంతర కరెంటు అందిస్తున్న ఘనుడు కేసీఆర్ గారు.

మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు మన రాష్ట్రంలో 2,200 మెగావాట్ల విద్యుత్ మాత్రమే మనకు అందుబాటులో ఉండేది. ఇంత తక్కువ విద్యుత్‌తో నిజంగా ఈరోజు ఆరు గంటల కరెంటునివ్వడానికి ఏమేం చర్యలు చేపట్టాం, ఎక్కడి నుంచి విద్యుత్‌ను తీసుకొస్తున్నాం, ఎట్లా తీసుకొస్తున్నాం, దానికి ఎంత ఖర్చు పెడుతున్నామనే వివరాలు పూర్తిగా గౌరవ మంత్రి గారు కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ స్పష్టంగా చెప్పాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. అంతే కాకుండా రాబోయే రోజులలో 24 గంటల కరెంటును ఇస్తామని చెబుతున్నారు, 24 గంటల కరెంటు సరఫరా చేయడానికి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు, ఎన్ని సబ్‌స్టేషన్లను కొత్తగా మంజూరు చేయబోతున్నారు, ఏయే జిల్లాలకు ఎన్ని సబ్‌స్టేషన్‌లను ఇస్తున్నారు, లూజు లైన్‌లకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనే వివరాలు తెలపాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అంతే కాకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది, ఈ డబ్బును ఎక్కడినుంచి తెస్తారు, ఎప్పటిలోగా సమకూరుస్తారు, ఎన్ని సంవత్సరాలలోపు ఈ కరెంటును ఇవ్వగల్గుతామనే క్లారిటీ ఇవ్వాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. పది జిల్లాలలో ఒక్కొక్క జిల్లాకు కనీసం ఏప్రిల్‌మాసం నుంచి తొమ్మిది గంట కరెంటు సరఫరా చేస్తామని చెబుతున్నారు. తొమ్మిది గంటల కరెంటు సరఫరా ఇవ్వడానికి ఏయే జిల్లాలలో ఏమేం ఏర్పాట్లు చేశారనే క్లారిటీ ఇవ్వాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

స్పష్టంగా ప్రణాళిక ఇచ్చినప్పటికీ ఈరోజు జరుగుతున్న చర్చలో విద్యుచ్ఛక్తి రంగంలో 60 సంవత్సరాల చరిత్ర బయటకు వస్తుందేమో అని, దానికి సాక్ష్యంగా నిలబడడానికి ఇష్టం లేకవారు బయటకు వెళ్లిపోయినట్లు ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం సీలేరు కాంప్లెక్స్ నుండి 390 మెగా వాట్లు, కృష్ణపట్నం నుండి 862 మెగా వాట్లు, సాంప్రదాయేతర ఇందనం నుండి 307 మెగా వాట్లు మన రాష్ట్రానికి రావాల్సి ఉంది. మొత్తం మీద మనకు రావాల్సిన 1559 మెగా వాట్ల విద్యుత్తును ఇవ్వకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఇబ్బందులు పెట్టిందో మనకు తెలుసు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణ శాసన సభ ప్రారంభమైన మొదటి రోజే శాసన సభలో విద్యుచ్ఛక్తి ప్రభుత్వం సరిగ్గా ఇవ్వడం లేదని ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన సందర్భం కూడా ఉంది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి సరిగ్గా సరఫరా చేయడం లేదని గ్రామల్లో కూడా ప్రచారం చేశారని గ్రామాల్లోని ప్రజలు మాకు చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మనకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఏ రకంగా ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నం చేస్తూ, మరొకవైపు తనకు సంబంధించిన వాళ్లను, ఇంకా తన మాటలు వింటున్న వాళ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం మీదకు ఉసిగొలిపి, ఏ రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇబ్బందులు పెట్టాలి? పురిట్లోనే గొంతు నొక్కే ప్రయంత్నం ఏవిధంగా చేయాలి అని చూశారు. తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంలో సొంతంగా మనగలగదు, అణగదీయాలనే ఒక కుట్ర పూరిత ప్రయత్నాన్ని చేసినప్పుడు ఈ సభలో ఉన్న కొందరు మిత్రులు కూడా ఆ కుట్రలో భాగస్వాములు కావడం నిజంగా మన దురదృష్టం. ఒక వైపు తెలంగాణలో విద్యుదుత్పత్తికే అవకాశం లేకుండా చేసి, ఇక్కడ ఉన్న నీళ్లు, బొగ్గు రెండింటినీ తీసుకుపోయి ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టిన సందర్భం ఒకవైపు అయితే, కేంద్ర ప్రభుత్వం ఆ ప్రమాదాన్ని గమనించి చట్టంలో రూపొందించి తెలంగాణకు కొంతైనా న్యాయం చేద్దామనే ప్రయత్నం చేస్తే, ఆ చట్టాన్ని కూడా గౌరవించకుండా మనకు రావాల్సిన 1559 మెగా వాట్ల విద్యుత్తును ఇవ్వకుండా రాజకీయంగా తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ప్రభుతాన్ని, తెలంగాణ రైతాంగాన్ని నొక్కి పెట్టే ప్రయత్నం కొనసాగిందనేది ప్రజలందరికీ తెలిసిన విషయమే.

ప్రాజెక్టుల నుండి మనకు రావాల్సిన వాటా రాకపోవడం వలన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి అధికారులు విద్యుత్తు ఎక్కడ దొరికినా కొనుక్కు రావాలి, తెలంగణ రైతాంగాన్ని కాపాడుకోవాలి అని ప్రయత్నిస్తున్నారు. 60 సంవత్సరాలుగా తెలంగాణ రైతాంగం అన్యాయమైపోయింది, చెరువులు నాశనం చేసారు, దాని ద్వారా బావులు పోయాయి. పాతాళంలోకి వెళ్లి బోర్లు వేసుకుని నీళ్లు తెచ్చుకునే దుస్థితి కల్పించారు వేసిన పంట ఏ సంవత్సరం కూడా ఇంటికి వచ్చిన సందర్భం లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట భూమి కూడా ఎండిపోడానికి వీల్లేదు. ఎన్ని పైసలు ఖర్చు అయినా సరే, దేశంలో కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు తిరిగి అయినా సరే విద్యుచ్ఛక్తి తీసుకురావాలి, తెలంగాణ రైతాంగాన్ని కాపాడుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు జారీ చేశారు.

**2.00 ప.** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ఆదేశాలను అమలు చేస్తూ మన అధికారులు పనిచేస్తున్న సందర్భంలో, ప్రైవేట్ సంస్థల ద్వారా మనకు విద్యుత్ దొరకకుండా చేయడానికి, ప్రైవేటు సంస్థల వారిని పిలిపించి తెలంగాణ ప్రభుత్వానికి విద్యుత్ ఇవ్వడానికి వీల్లేదు, మేమే తీసుకుంటామని అడ్డుకున్న సందర్భం ఈ రోజు మన కళ్ల ముందు ఉంది. ఒకవైపు ప్రక్క రాష్ట్రంలో ఆ ప్రయత్నం జరుగుతుంటే తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ప్రజల ఆకాంక్షలవైపు నిలబడవలసిన వాళ్లు ఆనాడు తెలంగాణ ఆకాంక్షలు వ్యతిరేకించకపోగా, రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిలబెడతారేమో, పొరుగు రాష్ట్రంతో ఇబ్బందులు జరుగుతున్నప్పుడు ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ హక్కుల కోసం కొట్లాడతారనుకుంటే ఆ ఆశలు అడిఆశలైనాయి. తెలంగాణ ఆకాంక్షల విషయంలో మరియు తెలంగాణ హక్కుల కోసం కూడా కలిసి రాకుండా, తెలంగాణ ప్రజలకు తీవ్రమైన అన్యాయాన్ని ద్రోహాన్ని చేస్తున్నారు.

పోలవరం ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరమనే విషయాన్ని కేంద్రం పునర్వ్యవస్థీకరణ చట్టంలో తెలిపి ప్రాజెక్టుకు కావలసిన మండలాలను, గ్రామాలను తీసుకున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి లేకుండా చేయడం కోసం ఆ 7 మండలాల్లో వున్న సీలేరు పవర్ ప్రాజెక్టును కొట్టివేయడం కోసం, కేంద్రంలో తమకున్న అధికారాన్ని, మిత్రుత్వాన్ని ఉపయోగించుకుని 7 మండలాలను బలవంతంగా ఆంధ్ర ప్రదేశ్‌లో కలుపుకున్నారు. సీలేరు పవర్ ప్రాజెక్టు మనకు లేకుండా చేయడానికే తప్పా, వారికి వీటితో ఏ విధమైన ఉపయోగం లేదు.

కృష్ణపట్నం పూర్తై కమీషన్ అయ్యే సందర్భంలో కుట్ర పూరితంగా తెలంగాణ రాష్ట్రానికి కరెంట్ ఇవ్వాల్సి వస్తుందన్న ఆలోచనతో దాన్ని కూడా అడ్డుకున్నారు. ఎన్ని ఆటంకాలకు, కుట్రలకు పాల్పడ్డా కూడా తెలంగాణ ప్రభుత్వం ఆగలేదు. ముఖ్య

మంత్రి గారి ఆదేశాలను విద్యుత్ శాఖ అధికారులు తు.చ. తప్పకుండా పాటించారు. ఈ దేశంలో ఎక్కడ దొరికిన షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ అగ్రిమెంట్ల ద్వారా రోజు వారి ఎక్స్ఛేంజ్‌ల ద్వారా తీసుకోవడం వల్ల తెలంగాణ రైతాంగానికి, ప్రజలకు అనుకున్న పద్ధతిలో విద్యుచ్ఛక్తిని అందించడానికి అన్ని రకాలుగా ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటికి, గత 10-15 సంవత్సరాల శాసనసభల్లోని ఏ ఒక్క రోజు విద్యుత్ సమస్యపై గొడవ లేకుండా సభ నడవలేదు. ఎండాకాలంలో కూడా రైతులు రోడ్లపై ధర్నాలు, రాస్తా రోకోలు, సబ్ స్టేషన్లపై దాడి చేయడం, అధికారులను బంధించడం వంటి విషయాలు చూడని సందర్భాలు లేవు. పరీక్షలు వచ్చాయంటే పిల్లల కంటే ముందు తల్లితండ్రులు ఎక్కువ భయపడే పరిస్థితి. లీటర్ల కొద్ది కిరోసిన్‌ని, కొవ్వొత్తులు కొని ఇంటిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి, దుస్థితి. పరిశ్రమల పరిస్థితి చెప్పనలవి కాదు. వేలాదిగా చిన్న తరహా పరిశ్రమలు మూతపడే విధంగా తీసుకువచ్చి, వారి తప్పులను తెలంగాణ ఉద్యమంపై వేసే ప్రయత్నం చేశారు. గ్రామాల్లో అయితే వారాల కొద్ది కట్లు ఉండేవి. పట్టణాల్లో అయితే గంటల తరబడి విద్యుత్ కోతలు ఉండేవి. పరిశ్రమలు నెలకు 10-15రోజులు పనిచేయకుండా మూత పడిన పరిస్థితి. కానీ ఇవాళ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయనే విషయం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అనుభవంలోకి వచ్చాయి.

తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరించి, తెలంగాణలో కరెంటు ఉత్పత్తి లేదని వారు చేసిన పనిని గొప్పగా వారి ముఖ్య మంత్రి గారే చెప్పిన సందర్భాలు మనం చూశాము. గతంలో చాలా మంది ముఖ్య మంత్రులు మాట మాట్లాడితే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చూపించేవారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ తప్పా, పవర్ ఇచ్చిన దాఖలాలు లేవు. కానీ, అప్పటి ఒక ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్రం ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయగానే బయటికి వచ్చి మూడు గంటలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజలందరూ ఎదురు చూశారు, ఏ గొప్ప వరం ఇస్తాడో అని, గొప్ప పని చేస్తాడో అని తెలంగాణ ప్రజలు ఎదురుచూశారు. తెలంగాణ అక్కర లేదు కాని, నేనేదో చేస్తానని చెబుతాడనుకున్నాము. కానీ చేసిన దొంగతనాన్ని బయట పెట్టుకున్నారు. అంతకు మునుపు ఒక ఆయన కరెంటు వైర్లపై బట్టలు ఆరవేసుకుందామంటే, మరొక ఆయన తెలంగాణ వస్తే మీకు కట్లు తప్పా, ఏమి ఉండదన్నారు.

ఆనాటి ఉద్యమ నాయకుడైన మన ముఖ్య మంత్రి గారు 24 గంటల్లోపే సరైన సమాధానం చెప్పారు. ఈ రోజు మీరు చేసిన పాపం వల్ల తెలంగాణకు కరెంటు లేకుండా పోయిన మాట వాస్తవం. కాని ఒక సంవత్సర కాలంలోనే దాన్ని ఎలా పూడ్చుకోవచ్చో, రైతాంగానికి, ప్రజలకు ఏ రకంగా అనుకున్న పద్ధతుల్లో విద్యుచ్ఛక్తిని అందించవచ్చో, పొరుగు రాష్ట్రాలతో మాట్లాడి, ఉద్యమ నాయకుడిగా ప్రజలకు ధైర్యాన్ని, ఊరట ఇచ్చారు. ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు ధైర్యంగా ఈ మాటను చెప్పలేదు. ప్రతి కూల అంశాన్ని కూడా జరిగిన ప్రతి ఎన్నికల సభలో చెప్పారు. తెలంగాణ ప్రజలారా ఒక్క సంవత్సర కాల సమయం ఇవ్వండి నాకు. ఒకపూటలో తీసుకువచ్చేది కాదు. ఒక సంవత్సర కాలంలో అనుకున్న ప్రకారం నేను మీకు విద్యుచ్ఛక్తిని అందిస్తా. దానికి సరిపోయే అన్ని ప్రయత్నాలు చేస్తా, పక్క రాష్ట్రం వారితో కూడా మాట్లాడుతా, ఎవరి కాళ్లైనా పట్టుకుంటా, అనుకున్న ప్రకారం మీకు కరెంటు ఇస్తానని ఆనాడు సభలో చెప్పారు. ప్రజలు కూడా దాన్ని అంగీకరించారు. ముఖ్య మంత్రి గారు చెప్పిన మాట ప్రకారం, ప్రజలు ఇచ్చిన సంవత్సర సమయాన్ని తీసుకోకుండా కేవలం ఆరు నెలల కాలంలోనే రాత్రి, పగలు పనిచేసి ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కేవలం ఆరు నెలల కాలంలోనే తెలంగాణ రైతాంగానికి, విద్యార్థులకు, పరిశ్రమలకు, గృహ అవసరాలకు అన్నింటికీ అనుకున్న ప్రకారం విద్యుత్‌ను ఇవ్వగలుగుతున్నాము. వాస్తవానికి ఈ ప్రయత్నం వెనుక ముఖ్యమంత్రి గారి దూర దృష్టి, ప్రతిక్షణం ముఖ్య మంత్రి గారి సమీక్షదాని పట్ల వారు చూపించిన శ్రద్ధ వీటితోపాటు జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ అధికారుల సి.ఎమ్.డి.ల కృషి ఫలితంగా ఇవాళ ఇది సాధ్యమైంది.

**2.10 మ.**

ఒకవైపు ఉన్న ఇబ్బందులను అధిగమిస్తూ జరుగుతున్న కుట్రలను ఛేదించడం ఆర్థికంగా కొంత ఇబ్బందికరమైనప్పటికి కూడా ప్రభుత్వం అనుకున్న ప్రకారం ప్రజలకు సహాయం చేసింది. ఈ రోజు క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారులంతా కూడా ముఖ్యమంత్రిగారి మాటను నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఇన్ని చేసినప్పటికి కూడా గౌరవ ప్రతిపక్ష మిత్రులు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రసంగించాల్సింది పోయి, సమర్థించాల్సింది పోయి కోడిగుడ్డుపై ఏదో చేసిందనే సామెతగా ఇంకా లోపాలు వెతికే ప్రయత్నం చేస్తున్నారు. వారు చేయలేని దానిని మరొకరు చేస్తుంటే సహించలేని తత్వం వారికి ఉన్నది. ఇది చాలా బాధాకరమైన విషయము. ముఖ్యమంత్రిగారు రైతులను వరి నాట్లు వేసుకొవద్దన్నారు. అందుకే విద్యుత్ సరిపోయో పద్దతిలో ఇచ్చారని కొంతమంది సభ్యులు అన్నారు. కానీ, వాస్తవాన్ని అంకెల ద్వారా స్పష్టంగా వివరిస్తాను. 2013-2014నుండి 2014-2015,

2015-2016 డిమాండ్ చూసుకుంటే 2013-2014 ఏప్రిల్‌లో ఆనాటి ప్రభుత్వం విద్యుత్ 126 మెగా మిలియల్ యూనిట్లువిద్యుత్ ఇచ్చింది. మన ప్రభుత్వం 2014-2015లో 139 మెగా మిలియల్ యూనిట్లు, అదే విధంగా మే, జూన్,జులై మాసాలలో చూసుకుంటే అప్పటికి ఇప్పటికి పొంతన లేదు. జూలై 2013-2014లో వారు ఇచ్చింది 111మిలియల్ యూనిట్లయితే, 2014-2015లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత 128యూనిట్లు, ఈ సంవత్సరం 2015-2016 జూలైలో మనం ఇచ్చినది 142 మిలియన్ యూనిట్లు, అదేవిధంగా 2013-2014 ఆగస్టులో 124 మిలియన్ యూనిట్లు అయితే, 2014-2015లో 133 మిలియన్ యూనిట్లుగా,2015-2016లో 142గా ఉన్నది. అదే విధంగా సెప్టెంబర్ మాసంలో చూసుకుంటే 2013-2014లో 131 మిలియన్ యూనిట్లు అయితే, 2014-2015లో మనము 140 మిలియన్ యూనిట్లు ఇచ్చాము. ఈ సంవత్సరం 2015-2016లో 142.46 మిలియన్ యూనిట్లును కేటాయించాము. దీనిని బట్టి ప్రతిపక్షం వారు చెప్పిన మాటల్లో నిజం లేదని తెలుస్తుంది. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను చూడడం వారికి ఇష్టం లేదని, కళ్లు ఉండి కూడా కబోధుల్లా ప్రతిపక్షం వారు ప్రవర్తిస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాటితో సంతృప్తి పడక, ఎప్పుడైతే అనుకున్న ప్రకారం రైతాంగానికి, పరిశ్రమలకు, గృహవాసరాలకు, విద్యుత్ అందించాలని, అలాగే తెలంగాణ రైతాంగానికి వీలైనంత త్వరగా ఉరటునివ్వాలని, రైతాంగాన్ని కాపాడుకోవాలి, ఆర్థికంగా అభివృద్ధిలోకి తేవాలనే ఉద్ధేశ్యంతో వచ్చే మార్చి పూర్తైన వెంటనే రైతాంగానికి పగటి పూటనే 9గంటల విద్యుత్‌ను ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చిన మరుక్షణం నుండే మా సిఎమ్‌డిలు బోర్డు మీటింగ్ పెట్టుకొని, వెంటనే రంగంలో దిగి, కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. ఇది కేవలం రాజకీయ ఉపన్యాసం కాదు, స్పష్టంగా సంఖ్యలతో ఏ సంవత్సరానికి ఎంత ఇవ్వగలిగామో, ఏ రోజుకు ఎన్ని గంటలు ఇవ్వగలుగుతామో, ఏ సంవత్సరానికి ఈ రాష్ట్రంలో మిగులు విద్యుత్ తయారు కాబోతుందో ప్రతిది రాసి శాసనసభకు సమర్పిస్తున్నాము. ప్రతిపక్షం వారి లాగ సంవత్సరాలు తరబడి మాట ఇస్తూ, మోసం చేయలేము. మన ముఖ్యమంత్రి గారి నోటి నుంచి ఒక మాట వస్తే అది అమలై తీరుతాదనే విశ్వాసం ఈ రోజు తెలంగాణ ప్రజలలో ఉంది. చెప్పిన పద్ధతిలో తెలంగాణను ఏ విధంగా తెచ్చారో, మాట ఇచ్చిన ప్రకారం విద్యుత్‌ను ఏవిధంగా ఇచ్చారో, అనుకున్న ప్రకారం త్రాగునీరు, సాగునీరు కోసం నిర్ణయాలు ఏవిధంగా తీసుకుంటున్నారో ఇవాళ రాష్ట్రప్రజలందరికి తెలుసు. అందుకే ముఖ్యమంత్రిగారు, 9గంటలు విద్యుత్‌ను పగటిపూటనే నిరంతరాయంగా ఇవ్వాలని చెప్పి నిర్ణయించారు. దాని అమలు కొరకు ప్రభుత్వం కొన్ని చర్యలు మరియు జెన్‌కో, ట్రాన్స్‌కో కూడా కొన్ని చర్యలు తీసుకుంది. రాష్ట్రవిభజన తర్వాత కేవలం 6నెలల కాలంలోనే అనుకున్న విధంగా విద్యుత్‌ని అందించడానికి మేముకొన్ని చర్యలు తీసుకున్నాము. టిఎస్ జెన్‌కోను 74శాతం నుండి 80శాతం వరకు మెరుగుపరచగలిగాము. టి&డి నష్టాలను 16.83శాతం నుండి 15.90శాతముకు తగ్గించగలిగాము. 24 గంటలలో దఫాల వారిగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి మేము ప్రయత్నం చేశాము. అంతేగాక స్వల్పకాలిక విద్యుత్ ఒప్పందాలను కూడా కుదుర్చుకోవడం ద్వారా ఇంకా అంతకు మించి ఎక్స్చేంజ్‌లో ఎప్పటికప్పుడు నిమిష, నిమిషమూ మా సిఎమ్‌డిలు పరిశీలిస్తూ ఏ క్షణంలో విద్యుత్ తక్కువ రేటుకు దొరికితే ఆ క్షణంలోనే కొనుగోలు చేయడం ద్వారా వీలైనంత మేరకు రాష్ట్రానికి ఆర్థిక భారం తగ్గిస్తూ నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి ప్రయత్నం చేశాము. మధ్యకాలిక, దీర్ఘకాలిక విద్యుత్ సేకరణ కొరకు 3300మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరకు ఇప్పటికే ఆర్డర్స్ ఇచ్చాము. 2015 సెప్టెంబర్ వరకు 435 మిలియన్‌యూనిట్ల అదనపు విద్యుత్ కోసం ఆర్డర్ ఇచ్చాము. 2015-2016 అక్టోబర్ నుంచి మార్చి వరకు సుమారు 550 మెగా వాట్ల విద్యుత్ కోసం కూడా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా 2015 సెప్టెంబర్ వరకు 222మెగా వాట్లను, మార్చి 2016 వరకు 374 మెగా వాట్లు

జడ్జర్ విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్‌ను తీసుకోవడం జరిగింది. "జెన్‌కో ప్లాన్" ఏమిటనే విషయం కూడా మిత్రులు వారు అడగడం జరిగింది. జెన్‌కోకు సంబంధించి మొత్తం భారతదేశంలోనే ఒక రికార్డును సృష్టిస్తూ అనుకున్న విధంగా ఒక్క సంవత్సర కాలంలోనే అన్ని అనుమతులు తీసుకుని మణుగూరు, కొత్తగూడెం, దామచర్ల, మొత్తం 5880 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

**2.20 మ.** మొత్తం భారత దేశ చరిత్రలోనే ఒక రికార్డును సృష్టిస్తూ, అనుకున్నదే తడవుగా ఒక సంవత్సరంలోనే అన్ని అనుమతులూ తీసుకువచ్చి, మణుగూరు, కొత్తగూడెం, దామరచర్ల 1880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగిందని తెలియజేయడానికి నేను గర్వపడుతున్నాను. ప్రభుత్వం రంగంలో 5880 మెగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు కూడా రాబోతున్నాయి. అంతేకాదు అధ్యక్షా. ఈ

మంత్రి గారి ఆదేశాలను విద్యుత్ శాఖ అధికారులు తు.చ. తప్పకుండా పాటించారు. ఈ దేశంలో ఎక్కడ దొరికిన షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ అగ్రిమెంట్ల ద్వారా రోజు వారి ఎక్స్ఛేంజ్‌ల ద్వారా తీసుకోవడం వల్ల తెలంగాణ రైతాంగానికి, ప్రజలకు అనుకున్న పద్ధతిలో విద్యుచ్ఛక్తిని అందించడానికి అన్ని రకాలుగా ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటికి, గత 10-15 సంవత్సరాల శాసనసభల్లోని ఏ ఒక్క రోజు విద్యుత్ సమస్యపై గొడవ లేకుండా సభ నడవలేదు. ఎండాకాలంలో కూడా రైతులు రోడ్లపై ధర్నాలు, రాస్తా రోకోలు, సబ్ స్టేషన్లపై దాడి చేయడం, అధికారులను బంధించడం వంటి విషయాలు చూడని సందర్భాలు లేవు. పరీక్షలు వచ్చాయంటే పిల్లల కంటే ముందు తల్లితండ్రులు ఎక్కువ భయపడే పరిస్థితి. లీటర్ల కొద్ది కిరోసిన్‌ని, కొవ్వొత్తులు కొని ఇంటిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి, దుస్థితి. పరిశ్రమల పరిస్థితి చెప్పనలవి కాదు. వేలాదిగా చిన్న తరహా పరిశ్రమలు మూతపడే విధంగా తీసుకువచ్చి, వారి తప్పులను తెలంగాణ ఉద్యమంపై వేసే ప్రయత్నం చేశారు. గ్రామాల్లో అయితే వారాల కొద్దీ కట్లు ఉండేవి. పట్టణాల్లో అయితే గంటల తరబడి విద్యుత్ కోతలు ఉండేవి. పరిశ్రమలు నెలకు 10-15రోజులు పనిచేయకుండా మూత పడిన పరిస్థితి. కానీ ఇవాళ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయనే విషయం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అనుభవంలోకి వచ్చాయి.

తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరించి, తెలంగాణలో కరెంటు ఉత్పత్తి లేదని వారు చేసిన పనిని గొప్పగా వారి ముఖ్య మంత్రి గారే చెప్పిన సందర్భాలు మనం చూశాము. గతంలో చాలా మంది ముఖ్య మంత్రులు మాట మాట్లాడితే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చూపించేవారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ తప్పా, పవర్ ఇచ్చిన దాఖలాలు లేవు. కానీ, అప్పటి ఒక ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్రం ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయగానే బయటికి వచ్చి మూడు గంటలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రజలందరూ ఎదురు చూశారు, ఏ గొప్ప వరం ఇస్తాడో అని, గొప్ప పని చేస్తాడో అని తెలంగాణ ప్రజలు ఎదురుచూశారు. తెలంగాణ అక్కర లేదు కాని, నేనేదో చేస్తానని చెబుతాడనుకున్నాము. కానీ చేసిన దొంగతనాన్ని బయట పెట్టుకున్నారు. అంతకు మునుపు ఒక ఆయన కరెంటు వైర్లపై బట్టలు ఆరవేసుకుందామంటే, మరొక ఆయన తెలంగాణ వస్తే మీకు కట్లు తప్పా, ఏమి ఉండదన్నారు.

ఆనాటి ఉద్యమ నాయకుడైన మన ముఖ్య మంత్రి గారు 24 గంటల్లోపే సరైన సమాధానం చెప్పారు. ఈ రోజు మీరు చేసిన పాపం వల్ల తెలంగాణకు కరెంటు లేకుండా పోయిన మాట వాస్తవం. కాని ఒక సంవత్సర కాలంలోనే దాన్ని ఎలా పూడ్చుకోవచ్చో, రైతాంగానికి, ప్రజలకు ఏ రకంగా అనుకున్న పద్ధతుల్లో విద్యుచ్ఛక్తిని అందించవచ్చో, పొరుగు రాష్ట్రాలతో మాట్లాడి, ఉద్యమ నాయకుడిగా ప్రజలకు ధైర్యాన్ని, ఊరట ఇచ్చారు. ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు ధైర్యంగా ఈ మాటను చెప్పలేదు. ప్రతి కూల అంశాన్ని కూడా జరిగిన ప్రతి ఎన్నికల సభలో చెప్పారు. తెలంగాణ ప్రజలారా ఒక్క సంవత్సర కాల సమయం ఇవ్వండి నాకు. ఒకపూటలో తీసుకువచ్చేది కాదు. ఒక సంవత్సర కాలంలో అనుకున్న ప్రకారం నేను మీకు విద్యుచ్ఛక్తిని అందిస్తా. దానికి సరిపోయే అన్ని ప్రయత్నాలు చేస్తా, పక్క రాష్ట్రం వారితో కూడా మాట్లాడుతా, ఎవరి కాళ్లైనా పట్టుకుంటా, అనుకున్న ప్రకారం మీకు కరెంటు ఇస్తానని ఆనాడు సభలో చెప్పారు. ప్రజలు కూడా దాన్ని అంగీకరించారు. ముఖ్య మంత్రి గారు చెప్పిన మాట ప్రకారం, ప్రజలు ఇచ్చిన సంవత్సర సమయాన్ని తీసుకోకుండా కేవలం ఆరు నెలల కాలంలోనే రాత్రి, పగలు పనిచేసి ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కేవలం ఆరు నెలల కాలంలోనే తెలంగాణ రైతాంగానికి, విద్యార్థులకు, పరిశ్రమలకు, గృహ అవసరాలకు అన్నింటికీ అనుకున్న ప్రకారం విద్యుత్‌ను ఇవ్వగలుగుతున్నాము. వాస్తవానికి ఈ ప్రయత్నం వెనుక ముఖ్యమంత్రి గారి దూర దృష్టి, ప్రతిక్షణం ముఖ్య మంత్రి గారి సమీక్షదాని పట్ల వారు చూపించిన శ్రద్ధ నీటితోపాటు జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ అధికారుల సి.ఎమ్.డి.ల కృషి ఫలితంగా ఇవాళ ఇది సాధ్యమైంది.

2.10 ఒకవైపు ఉన్న ఇబ్బందులను అధిగమిస్తూ జరుగుతున్న
మ. కుట్రలను ఛేధించడం ఆర్థికంగా కొంత ఇబ్బందికరమైనప్పటికి కూడా ప్రభుత్వం అనుకున్న ప్రకారం ప్రజలకు సహాయం చేసింది. ఈ రోజు క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారులంతా కూడా ముఖ్యమంత్రిగారి మాటను నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఇన్ని చేసినప్పటికి కూడా గౌరవ ప్రతిపక్ష మిత్రులు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రసంగించాల్సింది పోయి, సమర్థించాల్సింది పోయి కోడిగుడ్డుపై ఏదో చేసిందనే సామెతగా ఇంకా లోపాలు వెతికే ప్రయత్నం చేస్తున్నారు. వారు చేయలేని దానిని మరొకరు చేస్తుంటే సహించలేని తత్త్వం వారికి ఉన్నది. ఇది చాలా బాధాకరమైన విషయము. ముఖ్యమంత్రిగారు రైతులను వరి నాట్లు వేసుకోవద్దన్నారు. అందుకే విద్యుత్ సరిపోయే పద్ధతిలో ఇచ్చారని కొంతమంది సభ్యులు అన్నారు. కానీ, వాస్తవాన్ని అంకెల ద్వారా స్పష్టంగా వివరిస్తాను. 2013-2014నుండి 2014-2015,

2015-2016 డిమాండ్ చూసుకుంటే 2013-2014 ఏప్రిల్‌లో ఆనాటి ప్రభుత్వం విద్యుత్ 126 మెగా మిలియల్ యూనిట్లువిద్యుత్ ఇచ్చింది. మన ప్రభుత్వం 2014-2015లో 139 మెగా మిలియల్ యూనిట్లు, అదే విధంగా మే, జూన్,జులై మాసాలలో చూసుకుంటే అప్పటికి ఇప్పటికి పొంతన లేదు. జూలై 2013-2014లో వారు ఇచ్చింది 111మిలియల్ యూనిట్లయితే, 2014-2015లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత 128యూనిట్లు, ఈ సంవత్సరం 2015-2016 జూలైలో మనం ఇచ్చినది 142 మిలియన్ యూనిట్లు, అదేవిధంగా 2013-2014 ఆగస్టులో 124 మిలియన్ యూనిట్లు అయితే, 2014-2015లో 133 మిలియన్ యూనిట్లుగా,2015-2016లో 142గా ఉన్నది. అదే విధంగా సెప్టెంబర్ మాసంలో చూసుకుంటే 2013-2014లో 131 మిలియన్ యూనిట్లు అయితే, 2014-2015లో మనము 140 మిలియన్ యూనిట్లు ఇచ్చాము. ఈ సంవత్సరం 2015-2016లో 142.46 మిలియన్ యూనిట్లును కేటాయించాము. దీనిని బట్టి ప్రతిపక్షం వారు చెప్పిన మాటల్లో నిజం లేదని తెలుస్తుంది. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను చూడడం వారికి ఇష్టం లేదని, కళ్లు ఉండి కూడా కబోధుల్లా ప్రతిపక్షం వారు ప్రవర్తిస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాటితో సంతృప్తి పడక, ఎప్పుడైతే అనుకున్న ప్రకారం రైతాంగానికి, పరిశ్రమలకు, గృహావసరాలకు, విద్యుత్ అందించాలని, అలాగే తెలంగాణ రైతాంగానికి వీలైనంత త్వరగా ఉరటనివ్వాలని, రైతాంగాన్ని కాపాడుకోవాలి, ఆర్థికంగా అభివృద్ధిలోకి తేవాలనే ఉద్ధేశ్యంతో వచ్చే మార్చి పూర్తైన వెంటనే రైతాంగానికి పగటి పూటనే 9గంటల విద్యుత్‌ను ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చిన మరుక్షణం నుండే మా సిఎమ్‌డిలు బోర్డు మీటింగ్ పెట్టుకొని, వెంటనే రంగంలో దిగి, కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. ఇది కేవలం రాజకీయ ఉపన్యాసం కాదు, స్పష్టంగా సంఖ్యలతో ఏ సంవత్సరానికి ఎంత ఇవ్వగలిగామో, ఏ రోజుకు ఎన్ని గంటలు ఇవ్వగలుగుతామో, ఏ సంవత్సరానికి ఈ రాష్ట్రంలో మిగులు విద్యుత్ తయారు కాబోతుందో ప్రతిది రాసి శాసనసభకు సమర్పిస్తున్నాము. ప్రతిపక్షం వారి లాగ సంవత్సరాలు తరబడి మాట ఇస్తూ, మోసం చేయలేము. మన ముఖ్యమంత్రి గారి నోటి నుంచి ఒక మాట వస్తే అది అమలై తీరుతాదనే విశ్వాసం ఈ రోజు తెలంగాణ ప్రజలలో ఉంది. చెప్పిన పద్ధతిలో తెలంగాణను ఏ విధంగా తెచ్చారో, మాట ఇచ్చిన ప్రకారం విద్యుత్‌ను ఏవిధంగా ఇచ్చారో, అనుకున్న ప్రకారం త్రాగునీరు, సాగునీరు కోసం నిర్ణయాలు ఏవిధంగా తీసుకుంటున్నారో ఇవాళ రాష్ట్రప్రజలందరికి తెలుసు. అందుకే ముఖ్యమంత్రిగారు, 9గంటలు విద్యుత్‌ను పగటిపూటనే నిరంతరాయంగా ఇవ్వాలని చెప్పి నిర్ణయించారు. దాని అమలు కొరకు ప్రభుత్వం కొన్ని చర్యలు మరియు జెన్‌కో, ట్రాన్స్‌కో కూడా కొన్ని చర్యలు తీసుకుంది. రాష్ట్రవిభజన తర్వాత కేవలం 6నెలల కాలంలోనే అనుకున్న విధంగా విద్యుత్‌ని అందించడానికి మేముకొన్ని చర్యలు తీసుకున్నాము. టిఎస్ జెన్‌కోను 74శాతం నుండి 80శాతం వరకు మెరుగుపరచగలిగాము. టి&డి నష్టాలను 16.83శాతం నుండి 15.90శాతముకు తగ్గించగలిగాము. 24 గంటలలో దఫాల వారిగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి మేము ప్రయత్నం చేశాము. అంతేగాక స్వల్పకాలిక విద్యుత్ ఒప్పందాలను కూడా కుదుర్చుకోవడం ద్వారా ఇంకా అంతకు మించి ఎక్స్ఛేంజ్‌లో ఎప్పటికప్పుడు నిమిష, నిమిషమూ మా సిఎమ్‌డిలు పరిశీలిస్తూ ఏ క్షణంలో విద్యుత్ తక్కువ రేటుకు దొరికితే ఆ క్షణంలోనే కొనుగోలు చేయడం ద్వారా వీలైనంత మేరకు రాష్ట్రానికి ఆర్థిక భారం తగ్గిస్తూ నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి ప్రయత్నం చేశాము. మధ్యకాలిక, దీర్ఘకాలిక విద్యుత్ సేకరణ కొరకు 3300మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరకు ఇప్పటికే ఆర్డర్స్ ఇచ్చాము. 2015 సెప్టెంబర్ వరకు 435 మిలియన్‌యూనిట్ల అదనపు విద్యుత్ కోసం ఆర్డర్ ఇచ్చాము. 2015-2016 అక్టోబర్ నుంచి మార్చి వరకు సుమారు 550 మెగా వాట్ల విద్యుత్ కోసం కూడా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా 2015 సెప్టెంబర్ వరకు 222మెగా వాట్లను, మార్చి 2016 వరకు 374 మెగా వాట్లు

జడ్జర్ విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్‌ను తీసుకోవడం జరిగింది. "జెన్‌కో ప్లాన్" ఏమిటనే విషయం కూడా మిత్రులు వారు అడగడం జరిగింది. జెన్‌కోకు సంబంధించి మొత్తం భారతదేశంలోనే ఒక రికార్డును సృష్టిస్తూ అనుకున్న విధంగా ఒక్క సంవత్సర కాలంలోనే అన్ని అనుమతులు తీసుకుని మణుగూరు, కొత్తగూడెం, దామచర్ల, మొత్తం 5880 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

**2.20 మ.** మొత్తం భారత దేశ చరిత్రలోనే ఒక రికార్డును సృష్టిస్తూ, అనుకున్నదే తడవుగా ఒక సంవత్సరంలోనే అన్ని అనుమతులూ తీసుకువచ్చి, మణుగూరు, కొత్తగూడెం, దామరచర్ల 1880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగిందని తెలియజేయడానికి నేను గర్వపడుతున్నాను. ప్రభుత్వం రంగంలో 5880 మెగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు కూడా రాబోతున్నాయి. అంతేకాదు అధ్యక్షా. ఈ

రూపంలో వ్యవసాయ రంగానికి ఇచ్చింది మూడు వేల కోట్ల రూపాయలు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి రూ. 4257 కోట్లు సబ్సిడీని ప్రభుత్వం సమకూర్చిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

2.40 మ. అంతే కాదు గత ప్రభుత్వం ఎప్పుడూ ఏ ఒక్క సంవత్సరంలో కూడా జెన్‌కో ప్రాజెక్టులకు ఈక్విటీ కొరకు కానీ ఇతర అవసరాల కొరకు కానీ బడ్జెట్ కేటాయించలేదు. కానీ టీఆర్.ఎస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 2014-15లో రూ.1000 కోట్లు, 2015-16లో రూ.2000 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లోనే కేటాయించిందనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ శాసనసభ దృష్టికి తీసుకొస్తున్నాను.

తెలంగాణ ఉద్యమం విద్యుత్ సమస్యల గురించే ప్రారంభమైనది. గతంలో అప్పటి ప్రభుత్వం విద్యుశ్చక్తి బిల్లులను పెంచినప్పుడు అప్పటి ప్రభుత్వంలో ఉప సభాపతిగా ఉన్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతాంగం పరిస్థితి ఇప్పటికే మూలిగే నక్కలాగ ఉంటే దానిపైన తాటిపండు పడే పద్ధతుల్లో ఉన్నదని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నానని చెప్పడమే కాకుండా అవసరమైతే ఆంధ్ర ప్రాంతంలో కాలువల ద్వారా సాగునీరు అందిస్తున్నది కాబట్టి అక్కడ విద్యుశ్చక్తి బిల్లులను పెంచండి కానీ తెలంగాణ రైతాంగం నెత్తిన మరొక పిడుగుపాటు వేస్తానంటే తాను ఒప్పుకోను, సదరు రైతు వ్యతిరేక నిర్ణయంలో తాను భాగస్వామిని కానని, సదరు సమస్యను అధిగమించాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే సాధ్యమవుతుందని భావించి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆనాడు ఉన్న పదవులను వదిలేసి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారు. వారు చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఏ ఆలోచనతో ఏ సమస్య గురించి వారు ఆ పార్టీ నుంచి బయటికి వచ్చారో ఆ సమస్యను అనుక్షణం గుర్తు పెట్టుకొని తెచ్చిన తెలంగాణలో మొట్టమొదట న్యాయం చేయాల్సింది రైతులకేనని, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని పందలు, వేలసార్లు గుర్తు చేసుకున్న వారు మన ముఖ్యమంత్రి కాబట్టే అతి తక్కువ సమయంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపించగలిగారు.

అంతే కాకుండా ఇప్పటివరకు చేసిన దానితో సంతృప్తి పడకుండా చేయాల్సింది ఇంకా చాలా ఉన్నది. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి 24 గంటల విద్యుశ్శక్తి సరఫరా అందించాలి, ఈ రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దగలిగిననాడే వారి అసలు లక్ష్యం నెరవేరుతుందని ముఖ్యమంత్రి గారు రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్నారు కాబట్టి ఇవన్నీ సాధ్యమయ్యాయనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా 2018 సంవత్సరం చివరినాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారుస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు పాషాఖాద్రీ గారు లేవనెత్తిన అంశానికి సంబంధించి వాస్తవానికి రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవు. కాకపోతే వారి నియోజకవర్గంలో గతంలో వేసిన విద్యుత్ లైన్‌లు పాతవి, వాటికి రిపేర్ చేయాల్సిన పరిస్థితి రావడం మూలంగా కొన్నిసార్లు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతున్నది తప్ప విద్యుత్ కోతలు కావు. ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్‌ల రిప్లేస్‌మెంటు కొరకు చర్యలు తీసుకోవడానికి నగర ఎమ్మెల్యేలు మరియు సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయమని సూచన చేశారు, వారు కోరిన విధంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదరు సమావేశంలో వారికున్న విద్యుత్ సమస్యలన్నింటిని చర్చించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యుడికి హామీనిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet at 10.00 A.M., tomorrow.

(Then the House adjourned at 2.45 P.M., to meet again at 10.00 A.M., on Tuesday, the 6th October, 2015.)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**